ప్రజాశక్తి

మంగళవారం 30 జులై 2024 | 8 పేజీలు

ఎన్‌టిఆర్ | కృష్ణా

పారదర్శకంగా అర్జీల పరిష్కారం

- గ్రీవెన్స్‌లో కలెక్టర్ డాక్టర్ సృజన

ప్రజాశక్తి-విజయవాడ : అత్యంత పారదర్శకంగా, జవాబుదారీతనంతో నిర్ధిష్టమైన స్పష్టతతో అర్జీలను పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ డా. జి.సృజన అన్నారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో భాగంగా సోమవారం కలెక్టరేట్ శ్రీ పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ సృజన, జాయింట్ కలెక్టర్ డా. నిధి మీనా, డీఆర్‌వో వి.శ్రీనివాసరావు, జిల్లా పౌరసరఫరాల డీఎం జి.వెంకటేశ్వర్లు, కేఆర్ఆర్‌సీ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ ఇ.కిరణ్మయి, హౌసింగ్ పీడీ రజనీ కుమారి తదితరులతో కలిసి ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో మొత్తం 111 అర్జీలు అందాయి.

దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలి : విఎంసి కమిషనర్ ధ్యానచంద్ర

ప్రజల నుంచి స్వీకరిస్తున్న వినతిపత్రాల పరిష్కారానికి అధికారులు చర్యలు తీసుకోవాలని నగర కమిషనర్ ధ్యానచంద్ర ఆదేశించారు. సోమవారం విజయవాడ నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ రూమ్ లో ప్రజా ఫిర్యాదుల పరిష్కారం వేదిక కార్యక్రమం జరిగింది. మొత్తం 17 పిర్యాదులను స్వీకరించగా, వాటిలో అత్యధికంగా పట్టణ ప్రణాళిక విభాగానివి 5, ఇంజనీరింగ్ సంబంధించినవి 4, ప్రజారోగ్యం 3, యు సి డి 2, హార్టికల్చర్, రెవెన్యూ, ప్రాజెక్ట్స్ ఒకటి చొప్పున ఉన్నాయి. ఈకార్యక్రమంలో అడిషనల్ కమిషనర్లు డాక్టర్ ఏ మహేష్, కెవి.సత్యవతి, చీఫ్ ఇంజనీర్ ఏం ప్రభాకర్ రావు, చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ పి రత్నవళి, డిప్యూటీ కమిషనర్ రెవెన్యూ జి సజన, డిప్యూటీ సిటీ ప్లానర్ జూబిన్ చీరన్ రాయ్, ఎస్టేట్ ఆఫీసర్ టి శ్రీనివాసరావు, అకౌంట్స్ ఆఫీసర్ బి సత్యనారాయణమూర్తి, వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ బి సోమశేఖర్ రెడ్డి, ఆర్ఎఫ్ఒ వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

అర్జీలు స్వీకరిస్తున్న కలెక్టర్ డాక్టర్ సృజన

దరఖాస్తులను స్వీకరిస్తున్న కమిషనర్ ధ్యానచంద్ర

కౌలు రైతులకు స్వల్ప రుణమే!

- ఖరీఫ్ రుణ ప్రణాళిక లక్ష్యం రూ.3,734 కోట్లు
- సిసిఆర్‌సిదారులకు మంజూరు లక్ష్యం రూ. 210 కోట్లు

ప్రజాశక్తి-కృష్ణాప్రతినిధి

కౌలు రైతులను ప్రభుత్వాలు నిర్లక్ష్యం చేస్తున్నాయి. అత్యధిక సంఖ్యలో ఉన్న కౌలు రైతులకు పంట రుణాల మంజూరుకు అరకొరగానే బ్యాంకులకు లక్ష్యం నిర్ధేశిస్తున్నాయి. ఈ కొద్దిపాటి లక్ష్యం కూడా కాగితాలకే పరిమితమవుతోంది. దీంతో కౌలు రైతులు పంట పెట్టుబడులకు ప్రయివేటు వ్యాపారులను ఆశ్రయించకతప్పని పరిస్థితి ఏర్పడుతోంది. అధిక వడ్డీలు చెల్లించడం ద్వారా నష్టపోతున్నారు.

స్వల్ప రుణమే..!

ఖరీఫ్ పంట రుణాలు ఏప్రిల్ నుంచి సెప్టెంబర్ నెలాఖరు వరకు ఎక్కువగా తీసుకుంటారు. సీజన్‌లో ప్రతి ఏటా లక్ష్యాన్ని మించి రుణాలు మంజూరు చేస్తున్నామని బ్యాంకర్లు ప్రకటిస్తున్నాయి. గత ఏడాది రుణ ప్రణాళికలో రూ.2984 కోట్లు లక్ష్యంగా తీసుకోగా రూ.2,294 కోట్ల మేర రుణాలు మంజూరు చేసినట్లు ఘనంగా ప్రకటించారు. కానీ కౌలు రైతులకు పంట రుణాల మంజూరుకు కనీసం లక్ష్యాన్ని నిర్ణయించలేదు. కృష్ణాజిల్లాలో మూడో వంతు భూముల్లో పంటలు పండిస్తున్న కౌలు రైతులకు స్వల్పంగానే రుణాలు మంజూరు చేశారు. రెవెన్యూ అధికారులు గత ఏడాది 57,981 మందికిపైగా కౌలు రైతులకు క్రాప్ కల్టివేషన్ రైట్ కార్డు (సాగు ధృవీకరణ హక్కు పత్రాలు, సిసిఆర్‌సి) మంజూరు చేశారు. వీరిలో 11,557 మందికి కేవలం రూ.46.94 కోట్లు మాత్రమే రుణాలుగా మంజూరు చేశారు. 2024-25 ఖరీఫ్‌లో జిల్లాలో సాగయ్యే 4 లక్షల 20 వేల ఎకరాలకు సంబంధించి బ్యాంకర్లు రూ.3,734 కోట్లు పంట రుణాలు మంజూరు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. ఈ మొత్తంలో కౌలు రైతులకు రూ.210 కోట్లు అంటే 5.63 శాతం మాత్రమే రుణాలు మంజూరు చేయాలని లక్ష్యంగా నిర్దేశించుకన్నారు. గత ఏడాది కౌలు రైతులకు రుణాల మంజూరును పరిశీలించినప్పుడు... ఈ ఏడాది కూడా బ్యాంకులు లక్ష్యం పూర్తి చేయడంపైన సందేహాలు వ్యక్తమవుతున్నాయి.

రూ.21 కోట్లు రెన్యువల్ మాత్రమే

సిసిఆర్‌సి కార్డుల ఆధారంగానే కౌలు రైతులకులు రుణాలు మంజూరు చేస్తారు. స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ ప్రకారం వివిధ పంటలకు బ్యాంకులు విస్తీర్ణం ఆధారంగా నిర్ధేశించిన మొత్తం పంట రుణాలుగా ఇవ్వాలి. జిల్లాలో రెండు లక్షల మందికిపైగా కౌలు రైతులు ఉండగా, ఈ ఏడాది 70 వేల మందికి సిసిఆర్‌సి కార్డులు మంజూరు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. ఇప్పటి వరకు 51,176 మందికి కార్డులు మంజూరు చేశారు. నూతనంగా ఒక్కరికి కూడా రుణాలు మంజూరు చేయలేదు. గత ఏడాది రుణాలు చెల్లించిన కౌలు రైతులకు ఇప్పటి వరకు రూ.21 కోట్ల రుణాలను బ్యాంకులు రెన్యువల్ చేశాయి. ఈ కొద్దిపాటి రుణాలను పరిగణలోకి తీసుకుంటే లక్ష్యంలో పదో వంతు మాత్రమే మంజూరయ్యాయి. సిసిఆర్‌సి మంజూరు చేసిన కౌలు రైతులకు పంట రుణాలు మంజూరు చేయించడానికి చర్యలు తీసుకోవాల్సి ఉంది.

ప్రయివేటు అప్పుల భారం!

ఖరీఫ్ పంటల సీజన్ (మిగతా 2లో)

పోలీసు వ్యవస్థలో కొత్త ఆవిష్కరణలకు శ్రీకారం

- ఇక వినూత్న సాంకేతిక పద్ధతులతో పోలిసింగ్

ప్రజాశక్తి - విజయవాడ : ఎన్‌టిఆర్ జిల్లా పోలీస్ కమిషనరేట్ పరిధిలో వినూత్న సాంకేతిక పద్ధతులను ప్రవేశపెడుతున్నారు. ఈ పద్ధతులను ఉపయోగించుకుని పోలీసింగ్ నిర్వహించాలనే సంకల్పంతో పోలీస్ కమిషనర్ ఎస్.వి.రాజ శేఖర బాబు పోలీసింగ్ వ్యవస్థలో కొత్త ఆవిష్కరణలకు శ్రీకారం చుట్టారు. ఇప్పటికే ఈ-పహారా (బీట్), చెడునడత కలిగిన వ్యక్తులు, బ్లేడ్‌బ్యాచ్, గంజా విక్రయించే, సేవించే వ్యక్తులు, అసాంఘిక చర్యలకు పాల్పడే వ్యక్తులతోపాటు దొంగతనాలపైన, అసాంఘిక కార్యక్రమాలు జరిగే ప్రదేశాలపైన వర్నలబులిటి మ్యాపింగ్ చేసి ఉంచారు. సైబర్ నేరాలపై అవగాహన కోసం వివిధ కార్యక్రమాలు చేస్తున్నారు. దీనిలో బాగంగా టెక్నాలజీని అప్‌డేట్ చేయడంతో పాటు, సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమాలు పెద్దఎత్తున చేపట్టారు. ఈనేపధ్యంలోనే సోమవారం నుండి వివిధ అంశాలపై వినూత్న సాంకేతిక పద్ధతులను ఉపయోగిస్తున్నారు. భవిష్యత్తులో నేరాలు జరిగే ప్రదేశాలను కూడా అనుసంధానం చేసుకుంటూ నేరాలను అదుపు చేసేవిధంగా చర్యలు తీసుకుంటున్నారు.

ఈ-పహారా (బీట్ సిస్టం)

అన్ని పోలీస్‌స్టేషన్ల పరిధిలో పోలీస్ బీట్లను ఇప్పటి వరకు సాంప్రదాయ పద్ధతులలో ఏర్పాటు చేస్తున్నారు. అయితే ఇప్పటి నుండి ఈ- పహారా (బీట్)ను ప్రవేశపెట్టారు. బీటు కానిస్టేబుళ్ళ వారికి కేటాయించిన ప్రదేశాల్లో గస్తీ తిరుగుతూ సమస్యాత్మక ప్రాంతాల్లో ఉన్న ఆయా ప్రజలకు వారి సమస్య పరిష్కారం దిశగా చర్యలు తీసుకుంటారు. బీట్ సిబ్బంది పనితీరును మెరుగుపరచడానికి, ప్రజలకు త్వరితగతిన సేవలు అందించేందుకు ఈ పహారాలను ఏర్పాటు చేస్తున్నారు. ఈ - పహారా అనేది గూగుల్‌లో ఉన్న జిపిఎస్ లొకేషన్ ఆధారంగా ఒక సక్రమమైన పద్ధతిలో సమర్ధవంతంగా పనిచేసే ఒక వ్యవస్థ. ఇది పోలీస్ నేస్తం పోలీస్ అప్లికేషన్‌కు అనుసంధానమై ఉంటుంది. దీని ద్వారా గస్తీ తిరిగే కానిస్టేబుల్ సమర్ధవంతంగా, టెక్నాలజీకి అనుగుణంగా తన డ్యూటీ నిర్వహిస్తున్నారా లేదా అని ఉన్నతాధికారులు గమనిస్తూ సిబ్బందికి ఎప్పటికప్పుడు తగు సూచనలు చేస్తారు. అంతేకాకుండా వీరి కదలికలను అవసరానికి అనుగుణంగా మలుచుకోవడానికి ఈ-పహారా ఉపయోగపడుతుంది. ఈ-పహరాను పోలీసు కమిషనర్ డ్యాష్ బోర్డుకు అనుసంధానం చేస్తారు. డిసిపి, ఎసిపి, స్టేషన్ హౌస్ అధికారులంతా కూడా ఈ విధంగా కింది స్థాయి అధికారులు చేస్తున్న పనులను డ్యాష్ బోర్డులో ఒక క్లిక్ ద్వారా గమనిస్తారు. అలాగే ఇటువంటి నిఘాను భవిష్యత్తులో బ్లేడ్ బ్యాచ్, గంజా విక్రయించే, సేవించే వ్యక్తులు, అసాంఘిక చర్యలకు పాల్పడే వ్యక్తులకు అనుసంధానం చేసి వారి కదలికలపై కచ్ఛితమైన నిఘా పెడతారు. భవిష్యత్తులో నేరాలు జరిగే ప్రదేశాలను కూడా అనుసంధానం చేసుకుంటూ నేరాలను అదుపు చేసేవిధంగా చర్యలు తీసుకుంటారు.

యువతకు వీడియో కంటెస్ట్ ప్రోగ్రాం

యువతకు సోషల్ మీడియా, సైబర్ ద్వారా జరిగే నేరాల గురించి అవగాహన కల్పించడం ద్వారా నేరాలకు అడ్డుకట్ట వేయాలనే ప్రధాన ఉద్దేశంతో విజయవాడ నగరంలో ఉన్న ఇన్ఫ్లుయెన్సర్స్ (యుట్యూబ్, ఇంస్టాగ్రం, ఫేస్‌బుక్) లను ఆధారంగా చేసుకుని ఎక్కువ ఫాల్లోవర్స్ కలిగిన వ్యక్తులు)కు సైబర్ సేఫ్టీ, ఎక్యూజ్ సెంట్రిక్ ఉమెన్ అండ్ చైల్డ్ సేఫ్టీ, రోడ్ సేఫ్టీ విభాగాలపై వీడియో కాంటెస్ట్ నిర్వహిస్తారు. వీటిలో పాల్గొనే ఇన్ఫ్లుయెన్సర్స్ **https://docs.google.com/forms/d/1F0J0xufXazOaTKiNRv3vmEAxWr- 2TNuqfFkEBvz0WhY/edit** ఆన్ లైన్‌లింక్ ద్వారా సంబంధిత వివరాలను పొందుపరిచి రిజిస్టరై వీడియో కాంటెస్ట్‌లో పాల్గొనాలని పోలీసు కమిషనర్ కోరుతున్నారు. ఈ నేపధ్యంలోనే సోమవారం వీడియో కాంటెస్ట్‌కు సంబంధించిన గోడ ప్రతికను పోలీసు కమిషనర్ ఎస్.వి.రాజ శేఖర బాబు ఆవిష్కరించారు.

గోడ ప్రతికను ఆవిష్కరిస్తున్న పోలీసు కమిషనర్ ఎస్.వి.రాజ శేఖర బాబు

బాలికపై అత్యాచారం కేసులో ముగ్గురికి 20 ఏళ్ల జైలు

ప్రజాశక్తి - విజయవాడ : కొత్తపేట ఆంజనేయ వాగు సెంటర్ ఏరియాకు చెందిన బాలికపై అత్యాచారం చేసిన కేసులో ముగ్గురికి న్యాయస్థానం ఒక్కొక్కరికి 20 ఏళ్ల చొప్పున కఠిన కారాగార శిక్ష విధిస్తూ న్యాయస్థానం తీరఉప చెప్పింది. 2019 డిసెంబరు 3వ తేదీన భవానీపురం పోలీస్ స్టేషన్ బాలిక తల్లి ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేశారు. అప్పటి పశ్చిమ ఎసిపి సుధాకర్...అదే నెల 29వ తేదీన నిందితులైన భవానీపురం నాలుగు స్ధంబాల సెంటరు ప్రాంతానికి చెందిన ఉత్తరాది గురు సాయి చంద్ర అలియాస్ సాయి, గొల్లా సాయి అలియాస్ మెంటల్ సాయి, ఆర్‌టిసి వర్క్‌షాపు ప్రాంతానికి చెందిన పెయ్యల తరుణ్ కుమార్‌లను అరెస్టు చేసి కోర్టులో హాజరుపరిచారు. కోర్టు రిమాండ్ విధించింది. అనంతరం ముగ్గురిపై రౌడీషీటు, సస్పెక్ట్ షీట్లను తెరిచారు. విచారణ అనంతరం ఛార్జిషీటు నమోదు చేశారు. నిందితులైన మరో నలుగురు బాలురను అదుపులోకి తీసుకుని ప్రిన్సిపల్ మేజిస్ట్రేట్ జువైనల్ జస్టిస్ బోర్డులో హాజరుపరిచారు. బోర్డు ఆదేశం మేరకు జువైనల్ హోంకు తరలించారు. విచారణ అనంతరం ఉత్తరాది గురు సాయి చంద్ర, గొల్లా సాయి, పెయ్యల తరుణ్ కుమార్‌లపై నేరం రుజువైంది. దీంతో విజయవాడ పోస్కో కోర్టు ఇన్చార్జి న్యాయమూర్తి తిరుమల వెంకటేశ్వర్లు సోమవారం ముగ్గురు నేరస్తులకు ఒక్కొక్కరికి 20 ఏళ్ల చొప్పున కఠినకారాగార శిక్ష, రూ.25 వేల చొప్పున జరిమానా విధిస్తూ తీర్పు చెప్పారు. మిగిలిన బాలరపై ప్రిన్సిపల్ మేజిస్ట్రేట్ జువైనల్ జస్టిస్ బోర్డ్ వద్ద కేసు విచారణలో ఉంది. జరిమానా మొత్తం బాలికకు చెందేవిధంగా న్యాయమూర్తి ఆదేశించారు. ఈకేసులో ప్రాసిక్యూషన్ తరుపున స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్లు గుజ్జుల నాగి రెడ్డి, అప్పటి పశ్చిమ ఎసిపి సుధాకర్, సిఎంఎస్ ఇన్‌స్పెక్టర్, సిబ్బంది పర్యవేక్షణలో 8 మంది సాక్షులను విచారించారు.

భారత్ క్రీడాకారులను ప్రోత్సహిస్తూ సెల్ఫీ స్టాండ్ ఆవిష్కరణ

ప్రజాశక్తి - ఎడ్యుకేషన్ : పారిస్‌లో జరుగుతున్న 33వ ఒలింపిక్ క్రీడల్లో భారత కీర్తి పతాక రెపరెపలాడేలా భారతీయ క్రీడాకారులు పతకాలు సాధించాలని ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.సృజన ఆకాంక్షించారు. సోమవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో కలెక్టర్ డాక్టర్ జి.సృజన.. జెసి డాక్టర్ నిధి మీనా, (డీఎస్‌డీవో) ఎస్ఏ అజీజ్ ఐ ఛీర్ 4 భారత్ సెల్ఫీ స్టాండ్‌ను ఆవిష్కరించారు.

31 నుంచి పారిశుధ్యంపై స్పెషల్ డ్రైవ్

ప్రజాశక్తి-విజయవాడ : ఈనెల 31 నుంచి ఆగస్టు 9వ తేదీ వరకు 10 రోజులపాటు ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమం నిర్వహించాలని కలెక్టర్ డా. జి.సృజన అన్నారు. సోమవారం నగరంలోని కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో జిల్లా కలెక్టర్ సృజన.. జెసి నిధి మీనా, డీఆర్‌వో వి.శ్రీనివాసరావుతో కలిసి వివిధ శాఖల జిల్లాస్థాయి అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ డివిజన్, మండలస్థాయి అధికారులు వర్చువల్‌గా హాజరయ్యారు. పట్టణ పారిశుధ్యంపై విఎంసి కమిషనర్ హెచ్‌ఎం ధ్యానచంద్ర, గ్రామీణప్రాంతాల్లో ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమంపై డీపీవో ఎన్‌వీ శివప్రసాద్ యాదవ్, ఎన్‌టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ సన్నద్ధతపై డీఆర్‌డీఏ పీడీ కె.శ్రీనివాసరావు, పిల్లలపై లైంగిక వేధింపుల నివారణపై ఐసీడీఎస్ పీడీ జి.ఉమాదేవి పవర్ పాయింట్ ప్రజంటేషన్ ఇచ్చారు.

ఎంపి శివనాథ్‌కు వినతిపత్రం అందిస్తున్న నేతలు

ఇపిఎస్-95 పెన్షనర్ల సమస్యలపై ఎంపికి వినతి

ప్రజాశక్తి - విజయవాడ : ఇపిఎస్-95 పెన్షనర్ల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ విజయవాడ ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని)కి ఎపిఆర్‌పిఎ రాష్ట్ర, కృష్ణాజిల్లా నాయకులు సోమవారం వినతిపత్రం సమర్పించారు. రాష్ట్ర, జిల్లా నాయకులు ఎన్.ఎ.శాస్త్రి, పి. శ్రీనివాసరావు, వి.రాజేశ్వర రావు, జి.పి.రామస్వామి, ఎ.పున్నారావు, కె.కోటేశ్వరరావు తదితరులు ఎంపిని కలిసి పలు సమస్యలను విన్నవించారు. కనీస పెన్షన్ డిఎతో కలిపి రూ.9 వేలు ఇచ్చేలా పార్లమెంట్లో మాట్లాడాలని కోరారు. దీనిపై ఎంపి స్పందిస్తూ ప్రశ్నోత్తరాల సమయంలో దీనిని ప్రస్తావిస్తానని తెలిపారు. సంబంధిత కేంద్ర మంత్రికి లేఖ పంపాలని సూచించారు.

31న గిరిజన యువతకు జాబ్‌మేళా

ప్రజాశక్తి - ఎడ్యుకేషన్: గిరిజన యువతకు ఉపాధి కల్పించాలనే లక్ష్యంతో నిర్వహిస్తున్న జాబ్ మేళాలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ డా. జి. సృజన ఒక ప్రకటనలో కోరారు. పదో తరగతి లేదా ఇంటర్మీడియట్‌లో ఉత్తీర్ణులై ఇంగ్లీష్ భాష చదవడం, రాయడంలో నైపుణ్యంగల గిరిజన యువతీ యువకులకు సికింద్రాబాద్‌కు చెందిన ఎస్‌కె సేఫ్టీ వింగ్స్ ప్రైవేట్ లిమిటెడ్ కెఎల్ గ్రూప్ వారి సౌజన్యంతో జాబ్‌మేళా నిర్వహించి ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. ఈనెల 31న విజయవాడ సమీపంలోని గొల్లపూడిలో గల జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ (డిఆర్‌డిఎ) కార్యాలయంలో నిర్వహించే జాబ్ మేళాలో అర్హత కలిగిన గిరిజన యువతకు పికింగ్, ప్యాకింగ్, స్కానింగ్, లోడింగ్, అన్ లోడింగ్ వంటి ఉద్యోగాలలో అవకాశం కల్పించనున్నట్లు తెలిపారు. వారానికి ఐదు రోజులు షిప్టులు వారీగా పనిచేయాల్సి ఉంటుందని తెలిపారు. నెలకు రూ.17 వేల జీతం, పిఎఫ్, ఈఎస్ఐ, మెడికల్ ఇన్సూరెన్స్ సౌకర్యంతో పాటు అదనపు పనికి కూడా వేతనం చెల్లిస్తారని తెలిపారు. ఆసక్తిగల గిరిజన యువత బయోడేటాతో పాటు 10వ తరగతి లేదా ఇంటర్‌మీడియట్ ఉత్తీర్ణత సర్టిఫికెట్, కుల ధృవీకరణ పత్రం, ఆధార్‌కార్డు, రేషన్ కార్డు, పాస్‌పోర్ట్ సైజ్ ఫోటోతో బుధవారం ఉదయం 10 గంటలకు డిఆర్ డిఏ కార్యాలయంలో హాజరు కావాలని కోరారు. ఈ కార్యక్రమాన్ని జిల్లా గిరిజన సంక్షేమ అధికారిణి జె.సునీత పర్యవేక్షిస్తారని, వివరాలకు 7893751698 ఫోన్లో సంప్రదించాలని కోరారు.

గన్నవరం నుంచి ప్రధాన నగరాలకు విమానాలు

ఎంపి శివనాథ్‌కు కేంద్ర మంత్రి హామీ

ప్రజాశక్తి - గన్నవరం: గన్నవరం నుంచి దేశంలోని వివిధ ప్రాంతాలకు విమాన సర్వీసులు నడపాలన్న విజయవాడ ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని) చేసిన విజ్ఞప్తిపై కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు సానుకూలంగా స్పందించారు. ఢిల్లీలో మంత్రి రామ్మోహన్ నాయుడును ఎంపి శివనాథ్ సోమవారం కలిసి గన్నవరం నుంచి వారణాసి, అహ్మదాబాద్, పూణే, కోల్‌కత్తా, బెంగళూరు వంటి నగరాలకు విమానాలు నడపాలని కోరారు. ఇక్కడి నుండి వారణాసి వయా విశాఖపట్నం, కోల్‌కత్తా వయా విశాఖపట్నం, బెంగళూరు వయా హైదరాబాద్ లేదా కొచ్చి, అహ్మదాబాద్, పూణేలకు విమాన సర్వీసులు ప్రారంభించాలని విజ్ఞప్తి చేశారు. ఇండిగో సర్వే చేసిన ఈ మార్గాల్లో విమానాలు నడపాలని కోరారు.

'రాగూర్'కు పుస్తకాలు బహూకరణ

ప్రజాశక్తి - విజయవాడ : గవర్నర్ పేటలోని రాగూర్ స్మారక గ్రంథాలయానికి సాఫ్ట్‌వేర్ ఇంజినీరు పడమట రాఘవేంద్ర రావు రూ.3 వేల విలువైన ఆరు పుస్తకాలను అందించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ అధికారిణి కె.రమాదేవి పాల్గొన్నారు.

కౌలు రైతులకు స్వల్ప రుణమే !

మొదలైన వెంటనే విత్తనాలు, ఎరువుల కొనుగోలు, దమ్ములు దున్నేందుకు ట్రాక్టర్ కిరాయిలు, పొలాల్లో పనిచేసే కార్మికులకు కూలి చెల్లింపులు చేయాలి. ఎకరం విస్తీర్ణంలో వరి సాగు చేయడానికి రూ.40 వేలు, మెట్ట పంటలు సాగు చేయడానికి రూ.లక్ష వరకు పెట్టుబడి అవసరం అవుతోంది. పంటల పెట్టుబడికి తక్కువ వడ్డీకి లభ్యమయ్యే బ్యాంకు రుణాలు సాగుదారులకు ఊరట నిస్తాయి. రూ.లక్ష లోపు పంట రుణాలు తీసుకుని సకాలంలో చెల్లించిన వారికి వడ్డీ నగదును తిరిగి ప్రభుత్వాలు ఖాతాల్లో జమ చేస్తున్నాయి. మూడో వంతు విస్తీర్ణంలో పంటలు సాగుచేస్తున్న కౌలు రైతులకు అరకొరగానే రుణాలు లభ్యమవ్వడంతో అత్యధికులు ప్రయివేటు వ్యాపారులను ఆశ్రయించాల్సి వస్తోంది. నూటికి నెలకు రూ.3 నుంచి రూ.5 వరకు వడ్డీలు చెల్లిస్తున్నారు. కనీసం పంటల సాగు పూర్తయి దిగుబడులు రావడానికి ఆరు నెలలు పడుతోంది. ఈ కాలంలో రూ.50 వేలు అప్పు తీసుకున్న కౌలు రైతు వడ్డీకింద రూ.9 వేల నుంచి రూ.15 వేలు వడ్డీగా చెల్లించాల్సి వస్తోంది. దీంతో కౌలు రైతులకు రెక్కల కష్టం కూడా మిగలడంలేదు.

IN THE COURT OF THE CIVIL JUDGE (JUNIOR DIVISION AT MOVVA
I.A. 356/24 in IA 491/2022 in OS 176/2022

Between :
Khasibhatla Bala Krishna Sharma .... Petitioner
AND
1. Tammana Sesha Venkata Ramesh & another .... Respondents

To,
D1) Tammana Sesha Venkata Ramesh S/o Venkata Radha Krishna Murthy, Hindu, aged about 54 years, Properties
D2) Tammana Naga Venkata Ganga Suneetha, W/o Sesha Venkata Ramesh, Hindu, aged about 48 years, R/o D.No. 12-69/1, Ramanagaram Village, Challapalli Mandal, Krishna District.

పై నెంబరు గల పిటీషన్‌లో రెస్పాండెంట్‌లకు కోర్టుద్వారా ఎన్నిసార్లు కోర్టు నోటీసులు పంపినను తీసుకోనందున పేపరు ప్రకటన ద్వారా నోటీసులు అమలు జరుపుటకు కోర్టువారు ఉత్తర్వులు ఇచ్చినందున యిందుమూలంగా తెలియజేయడమైనది. కావున ది. 31-7-2024వ తేదీ ఉదయం 10-30 గం.లకు శ్రీ కోర్టువారి ఎదుట మీరు గానీ, మీ తరఫు న్యాయవాది ద్వారా గానీ హాజరై మీ యొక్క అభ్యంతరములు వున్న యెడల తెలుపుకోవలెను. లేనిపక్షమున మీ పరోక్షమున తీర్మానం చేయుదురు.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం)

వాయిదా: 31-7-2024 ఇట్లు
సనకా రఘురామప్రసాద్, బి.కాం., బి.ఎల్.,
న్యాయవాది, అవనిగడ్డ.
సెల్ : 9949988835.

ప్రకటన

బందరు, కృష్ణాజిల్లా 9వ అదనపు జిల్లా జడ్జిగారి ఉత్తర్వుల ప్రకారం G.W.O.P. No. 50/2024 నందు Vanka Ganesh S/o Late Sambasiva Rao, తన మైనరు సోదరి అయిన Vanka Kiranmae కి కలిపివున్న జాయింట్ ఆస్తి 196-87 గజాలలో తన చెల్లెలు చదువు మరియు భవిష్యత్తు కొరకు ఇద్దరి వాటాని అమ్ముటకు మైనర్ అయిన తన చెల్లెలుకు గార్డియన్‌గా నియమించమని మరియు మైనర్ అయిన తన చెల్లెలు ఆస్తిని విక్రయించుటకు అనుమతి ఇవ్వవలసినదిగా శ్రీ కోర్టువారిని అభ్యర్ధించి యున్నారు. కావున ఈ విషయంలో అభ్యంతరాలు వున్నవారు 3-9-2024లోపు కోర్టువారికి అభ్యంతరములు తెలుపవలసినదిగా కోర్టువారు ఆర్డరు వేసియున్నారు.

ఆస్తి షెడ్యూలు

కృష్ణాజిల్లా, మచిలీపట్నం స॥రి॥ వారి యిలాకా మచిలీపట్నం టౌను, చిలకలపూడి ఆర్.ఎస్. నెం. 426/1, మున్సిపల్ వార్డు-19, డోర్ నెం. 19/165 నకు చెందినటువంటి ఆస్తి వివరము

1వ ప్రతి :
తూర్పు : గుర్రం రామోజీగారి స్థలం అ. 4.3 లు
దక్షిణం : నరహరశెట్టి వల్లభాయిపటేల్ వగైరాల ఇల్లు స్థలము
పడమర : మట్టా సోమయ్య వగైరాలు ఇల్లు అ. 37.10 స్థలము వారి ప్రహరీగోడ అ॥ 41 లు
ఉత్తరం : ఈ దిగువ 2వ ప్రతి కొంత, పిల్లి నాగ బసవయ్య గారి ప్రహరీగోడ కొంత అ॥ 37.2 లు
ఈ హద్దుల మధ్య చ॥గ॥ 171.35 లు లేక చ॥ మీటర్లు 143.25 ర్లు ఖాళీ నివేశన స్థలము.

2వ ప్రతి :
తూర్పు : పిల్లి బసవయ్య గారి ప్రహరీ గోడ అ॥ 53 లు
దక్షిణం : పై ఒకటవ ప్రతి అ॥ 4.5 లు
పడమర : మట్టా సోమయ్య వగైరాల ఇల్లు స్థలము వారి ప్రహరీగోడ అ॥ 53లు
ఉత్తరం : మునిసిపల్ రోడ్డు అ. 4.3 లు
ఈ హద్దుల మధ్య 25 చ॥ గజములు, లేక 2.33 చ.మీటర్లు నడకదారి స్థలము.
వెరశి 2 ప్రతులు చ॥ గజములు 196.87 లేక చ,.మీ. 164.58 ర్లు ఖాళీ నివేశన స్థలము.

ఇట్లు
కె.జగన్‌మోహన్, బి.కాం., బి.ఎల్.,
అడ్వకేట్, మచిలీపట్నం.
సెల్ : 9393920468.

IN THE COURT OF HON'BLE PRL. JR. CIVIL JUDGE R.R.DIST. AT :: HAYATHNAGAR
O.S. No. 442 Of 2022

Between:
Sri P.Anantheshwara Swamy Plaintiffs
AND
T.Srinivasa Rao & others ...Defendants

To,
1). T.Srinivasa Rao, S/o. T.Ram Mohan Rao Aged about 51 Yrs, Occ. Business, R/o. 6th Line, Rajendranagar, Gudivada, Krishna Dist., A.P

Whereas, it is informed to that the above named Plaintiff filed the above suit for Declaration and other reliefs, against you and others, and for the relief of plaintiff to declare the Plaintiff is absolute owner and possessor of the suit schedule property. In the above court the matter is coming for your appearance, and the matter stands posted to **17-09-2024** for your appearance, and if you have any objections in the above case to appear in person or through an Advocate on that day in the above mentioned court at **10.30** A.M. otherwise the matter will be decided in your absence, as per law, and the schedule of property is that All that Plot No. 31 in Survey No. 72,76 and 77, admeasuring 175.0 Sq. Yds or 146.3 Sq. Mtrs, situated at Abdulla purmet Village, Abdullapurmet Mandal, (Earlier known as Hayathnagar Mandal), R.R.Dist., Telangana State is bounded by:- NORTH : Plot No. 32 SOUTH : 20'0 wide Road EAST : 20'0 wide Road WEST : Plot No. 11

BY ORDER OF THE COURT
YAGNAMURTHY RAMAKRISHNA
U.V. NAGA LAKSHMI
V.RAVI KUMAR
ADVOCATES

పబ్లిక్ నోటీసు
మహారాజశ్రీ అవనిగడ్డ సీనియర్ సివిల్ జడ్జి వారి సముఖమునకు
ఐ.పి.నెం.3/2017

బిట్వీన్ :
యలవర్తి నటరాజ్ ....పిటీషనర్/క్రెడిటార్
అండ్
1) గంగు వెంకట కృష్ణ పాండురంగారావు (డైయిడ్) 2) రేపల్లె కుసుమ
. ..రెస్పాండెంట్స్ 1 మరియు 2
3) గంగు జాన్ రిచర్డ్ 4) గంగు సిబారాణి 5) గంగు కృపారాణి 6) గంగు పద్మావతి
.....రెస్పాండెంట్స్ 3 టు 6

టు
3వ రెస్పాండెంట్ : 3) గంగు జాన్ రిచర్డ్ తండ్రి (లేటు) వెంకట కృష్ణ పాండు రంగారావు, హిందూ, వయస్సు 24 సం॥లు డోరు నెం. 1-456, అవనిగడ్డ, అవనిగడ్డ మండలము
4వ రెస్పాండెంట్ : 4) గంగు సిబారాణి తండ్రి (లేటు) వెంకట కృష్ణ పాండురంగారావు హిందూ, వయస్సు 28 సం॥లు డోరు నెం.1-456, అవనిగడ్డ, అవనిగడ్డ మండలము.
5వ రెస్పాండెంట్ : 5) గంగు కృపారాణి, తండ్రి (లేటు) వెంకట కృష్ణ పాండురంగారావు హిందు, వయస్సు 26 సం॥లు డోరు నెం. 1-456, అవనిగడ్డ, అవనిగడ్డ మండలము,
6వ రెస్పాండెంట్ : 6) గంగు పద్మావతి భర్త (లేటు) వెంకట కృష్ణ పాండురంగారావు హిందు, వయస్సు 50 సం॥లు డోరు నెం. 1-456, అవనిగడ్డ, అవనిగడ్డ మండలము,

పై నెంబరు ఇన్సాల్వెన్సీ పిటీషన్లో 3 టు 6 రెస్పాండెంట్స్ అయిన మీకు శ్రీ కోర్టువారి ఉత్తర్వుననుసరించి ఈ ప్రకటన ద్వారా నోటీసు అమలు పరచటమైనది. వాయిదా ది. 13.08.2024 ఉదయం గం.10.30 ని॥లకు పై కోర్టువారి ఎదుట మీరు స్వయముగా గానీ లేక అడ్వొకేటు ద్వారా గాని హాజరై మీ సమాధానము శ్రీ కోర్టువారికి తెలియజేయవలెను. లేని యెడల మీ పరోక్షమున కేసు విచారించబడునని తెలియజేయుచున్నాను.

అవనిగడ్డ
ది.29.07.2024 **ఇట్లు,**
గొల్తి గౌరీశంకర్, యం.కాం., బి.యల్.,
పిటిషనర్ తరుపు అడ్వొకేట్, అవనిగడ్డ.

IN THE COURT OF THE CIVIL JUDGE (JUNIOR DIVISION AT MOVVA
I.A. 355/24 in OS 176/2022

Between :
Khasibhatla Bala Krishna Sharma .... Plaintiff
AND
1. Tammana Sesha Venkata Ramesh & another .... Defendants

To,
D1) Tammana Sesha Venkata Ramesh S/o Venkata Radha Krishna Murthy, Hindu, aged about 54 years, Properties
D2) Tammana Naga Venkata Ganga Suneetha, W/o Sesha Venkata Ramesh, Hindu, aged about 48 years,
R/o D.No. 12-69/1, Ramanagaram Village, Challapalli Mandal, Krishna District.

పై నెంబరు గల దావాలో ప్రతివాదులకు కోర్టుద్వారా ఎన్నిసార్లు దావా సమన్లు పంపినను తీసుకోనందున పేపరు ప్రకటన ద్వారా దావా సమన్లు అమలు జరుపుటకు కోర్టువారు ఉత్తర్వులు ఇచ్చినందున యిందుమూలంగా తెలియజేయడమైనది. కావున ది. 31-7-2024వ తేదీ ఉదయం 10-30 గం.లకు శ్రీ కోర్టువారి ఎదుట మీరు గానీ, మీ తరఫు న్యాయవాది ద్వారా గానీ హాజరై మీ యొక్క అభ్యంతరములు వున్న యెడల తెలుపుకోవలెను. లేనిపక్షమున మీ పరోక్షమున తీర్మానం చేయుదురు.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం)

వాయిదా: 31-7-2024 ఇట్లు
సనకా రఘురామప్రసాద్, బి.కాం., బి.ఎల్.,
న్యాయవాది, అవనిగడ్డ.
సెల్ : 9949988835.

IN THE COURT OF THE (JUNIOR DIVISION) MOVVA, O.S. 18/2021

Between :
Indian Bank, Challapalli Represented by its Branch Manager, Challapalli.... Plaintiff
Vs
Lakshmi DUrga S.H.G. Mangalapuram, Rep. by its President Matta Ratna Kumari and others .... Defendants

To, D4 :
Motupalli Savitri, W/o Nirikshana Rao, Hindu, aged about 74 years, Properties, Member in Lakshmi Durga, S.H.G. Mangalapuram, R/o Mangalapuram, Challapalli Mandal.

పై నెంబరు గల దావాలో 4వ ప్రతివాదికి కోర్టు ద్వారా ఎన్నిసార్లు దావా సమన్లు పంపినను తీసుకోనందున పేపరు ప్రకటన ద్వారా దావా సమన్లు అమలు జరుపుటకు కోర్టువారు ఉత్తర్వులు ఇచ్చియున్నందున యిందుమూలంగా తెలియజేయట మైనది. కావున ది. 31-7-2024వ తేదీ ఉదయం 10-30 గం.లకు శ్రీ కోర్టువారి యెదుట మీరు గానీ, మీ తరఫు న్యాయవాది గారి ద్వారా గానీ, హాజరై మీ యొక్క అభ్యంతరములు వున్న యెడల తెలుపవలెను. కాని పక్షమున మీ పరోక్షమున తీర్మానం చేయుదురు.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం)

వాయిదా : 31-7-2024

ఇట్లు
సనకా రఘురామప్రసాద్, బి.కాం., .బి.ఎల్.,
న్యాయవాది, అవనిగడ్డ.
సెల్ : 9949988835.

మహారాజశ్రీ విజయవాడ XIV అదనపు జిల్లాజడ్జి వారి కోర్టులో
Crl.M.P.No. 559/2023
in
FCOP No. 667/2018

Between :
Budumuri Sunitha Bhargavi & anothers .... Petitioners
And
Budumuri Lakshmi Narayana ... Respondent

To,
Respondent :
Budumuri Lakshmi Narayana, S/o Panduranga Rao, Hindu, aged about 42 years, Business & Properties, R/o D.No. 3-24, Putla Cheruvu Village, Mandavalli Mandal, Krishna District.

పై నెంబరు పిటీషన్‌లో రెస్పాండెంట్ అను వారికి నోటీసు నిమిత్తం శ్రీ కోర్టువారు ది. 21-8-2024వ తేదీకి వాయిదా వేసియున్నారు. కావున వాయిదారోజు ఉదయం 10-30 గం.లకు పై కోర్టువారి యెదుట హాజరై మీ యొక్క ఆక్షేపణలను తెలుపుకొనవలెను. లేనియెడల మీ పరోక్షమున పై నెంబరు గల పిటీషన్ తీర్మానించబడును.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం)

వాయిదాతేది : 21-8-2024
విజయవాడ
ది.24-7-2024.
Budumuri Swetha Bhargavi,
Budumuri Lehari Karthika
O/o Block No. 187, SF-3, Ysr Colony,
Jakkampudi, Vijayawada-12

మహారాజశ్రీ విజయవాడ 13వ అదనపు జిల్లా కోర్టులో
I.A. No. 210/2024
MVOP No. 55/2015

బిట్వీన్ :
1. వెల్లటూరి చంద్రశేఖర్
2. వెల్లటూరి సాయికార్తీక్ .... పిటీషనర్స్
మరియు
1. నెక్కలపూడి సుబ్బారావు
2. కె. శైలజ
3. ది న్యూ ఇండియా ఇన్సూరెన్స్ కంపెనీ లిమిటెడ్ డివిజనల్ ఆఫీసు, విజయవాడ ... ప్రతివాదులు

టు,
ఆర్ 4 : నెక్కలపూడి రాజ్యలక్ష్మి, భర్త : సుబ్బారావు, మంతెన పోస్టు, కంకిపాడు మండలం, కృష్ణాజిల్లా.

పై నెంబరు పిటీషన్ ఐ.ఎ. నెం. 210/24 నందు శ్రీ కోర్టువారు మీకు ఎన్ని పర్యాయములు నోటీసులు పంపిననూ మీరు ఉద్దేశ్యపూర్వకంగా తీసుకొనక కాలయాపన చేయుచున్నందున మీకు ప్రజాశక్తి పేపరు ప్రకటన పూర్వకంగా నోటీసు ప్రచురించవలసినదిగా ఆర్డరు వేసి ది. 13-8-2024కు వాయిదా వేసి యున్నారు. కావున మీరు ది. 13-8-2024వ తేదీన ఉదయం 10 గం.లకు శ్రీ కోర్టువారి యెదుట హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొన వలసియున్నది. లేనియెడల శ్రీ కోర్టువారు మీ పరోక్షమున తీర్మానించెదరు.

(శ్రీ కోర్టువారి అనుమతితో)

వాయిదాతేది : 13-8-2024
విజయవాడ
ది.25-7-2024.
వై.వి.హనుమంతరావు, న్యాయవాది,
కస్తూరిబాయిపేట, విజయవాడ-10.
సెల్ : 9866226486

దావా సమను
IN THE COURT OF THE PRL.JUNIOR CIVIL JUDGE::NANDIGAMA
O.S.No.198/2022.

Between
Bhandary Nagabhushana Rao.
.... PLAINTIFF
And
Bhandary Kanakadurga & others.
.....DEFENDANTS.

To,
9. Mudavarthi Sailaja, W/o. Srivani Girija Prasad, C/o. Bhandaru Rajyalakshini, Hindu, House wife, aged about 44 years, residing at Door No. 10-50, Opp, Lakshmi Prasanna Theater, Nandigama

పై నెంబరు, దావాలో వాది భాగ పంపిణీ నిమిత్తం దావాదాఖలు చేసినందున స్వతహాగా గానీ, ప్లీడరు ద్వారా గానీ, అట్లే అన్ని ప్రశ్నలకు వుత్తరము చెప్పగూడిన కూడా వచ్చే ఏదో మనిషి ద్వారా గాని సదరు దావాకు ప్రత్యుత్తరము చెప్పగలందులకు 2024 సం॥ 3వ నెల 7వ తేదీన 10.30 గంటలకు యీ. కోర్టులో హాజరగుటకు వాయిదా యిచ్చియున్నారు. ఆ రోజున మీరు ఈ దావాలో సంజాయిషీ చెప్పుకొనుటకున్నూ శ్రీ కోర్టువారు వాయిదా ఇవ్వడమైనది. పై చెప్పబడ్డ దినమునందు మీరు హాజరు కాకుండా తప్పిపోయే యెడల మీ పరోక్షమందు ఈ వాజ్యమును విమర్శచేసి తీర్మానించట మగునని మీరు తెలుసు

వాయిదా: 7.8.2024
T.V.MARKANDESWARA RAO
T.V.V.S. SARMA,
ADVOCATES, NANDIGAMA.

చే'నేత'ను సంక్షోభం నుండి రక్షించండి

కృష్ణాజిల్లా కలెక్టరేట్ ఎదుట ధర్నా

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా): చేనేత పరిశ్రమను సంక్షోభం నుండి బయటపడటానికి చేనేత సహకార సంఘాలకు తక్షణమే పాలకవర్గ ఎన్నికలు నిర్వహించాలని ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర సమితి ఆధ్వర్యంలో సోమవారం కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం మాజీ అధ్యక్షులు కట్టా హేమ సుందర్, జిల్లా అధ్యక్షులు కోరాటి నారాయణరావు, కార్యదర్శి బి బాలసుబ్రమణ్యం, సిపిఐ ప్రతినిధి ఎం రామారావు తదితరులు మాట్లాడుతూ ప్రస్తుతం రాష్ట్రంలో దేశంలో నెలకొని ఉన్న ప్రభుత్వం చెల్లించవలసిన బకాయిలను వెంటనే చెల్లించాలని, నేతన్న నేస్తం పథకాన్ని 24 నుండి 34 వేల రూపాయలకు పెంచి సొంత మగ్గం ఉన్న వారితో పాటు నేసేవారికి, ఉపవత్తుల వారికి కూడా వర్తింపజేయాలని, కేంద్ర ప్రభుత్వం విధించిన జీఎస్టీని రద్దు చేయాలని, ఆదరణ పథకాన్ని పునరుద్ధరించి పరికరాలను సబ్సిడీతో పంపిణీ చేయాలని, 11 రకాల చేనేత వస్త్ర ఉత్పత్తుల రిజర్వేషన్ చట్టాన్ని కఠినంగా అమలు చేయాలని, చేనేత వస్త్ర ఉత్పత్తులకు ప్రభుత్వమే మార్కెటింగ్ కల్పించాలని, చేనేతలకు ప్రత్యేక బ్యాంకులను ఏర్పాటు చేసి సబ్సిడీ రుణాలను మంజూరు చేయాలని, జౌళి శాఖ నుండి విడదీసి చేనేత పరిశ్రమను కాపాడాలని, చేనేతకు రాష్ట్ర బడ్జెట్లో వెయ్యి కోట్ల రూపాయలు కేటాయించాలని, చేనేత కార్మికులకు మూడు సెంట్ల స్థలం ఇచ్చి పక్కా ఇల్లు, వర్క్ షెడ్లు ప్రభుత్వమే ఉచితంగా నిర్మించి ఇవ్వాలని, సిల్క్ రాయితీని రెండు వేల నుండి మూడు వేల రూపాయలకు పెంచి ఇవ్వాలని, చేనేత కార్మికుల కుటుంబానికి నెలకు రెండు వందల యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తు అమలు చేయాలని ముద్రా రుణాలు ఇచ్చిన ప్రతిసారి సబ్సిడీ ఇవ్వాలని, చేనేత మహిళలకు ప్రసూతి సమయంలో నెలకు ఐదు వేలు చొప్పున ఆరు నెలల పాటు ఆర్థిక సహాయం ఇవ్వాలని డిమాండ్ చేశారు. అనంతరం మీ కోసం కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి చంద్రశేఖర్‌రావుకు అర్జీ అందజేశారు.

విద్యార్థులకు అల్పాహారం

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు: మండలంలోని కవుతరం కానూరి దామోదరయ్య జిల్లా పరిషత్ పై స్కూల్లో శిక్షా -సప్తహ్ 7 రోజుల కార్యక్రమంలో భాగంగా చివరి రోజు సోమవారం గ్రామ పెద్దలు విబికెవి సుబ్బారావు 12 వేల రూపాయల వితరణతో విద్యార్థులకు అల్పాహార పులిహోర, రవ్వ కేసరి అల్పాహారం విందును విద్యార్థులకు అందించారు. మధ్యాహ్న భోజన పథకం తో పాటు ఈ అల్పాహారం విందు ను విద్యార్థులకు అందించడం పట్ల ప్రధానోపాధ్యాయులు బివిఎన్ఎల్ పద్మావతి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు మలిపెద్ది సుబ్రహ్మణ్యం, కొల్లి నాంజి బాబు, ఇడి కృష్ణారావు, నాగయ్య, పరసా పోతురాజు, కే గంటయ్య, తూము సుబ్బారావు, ఈశ్వరరావు పాల్గొన్నారు.

మహిళ అదృశ్యంపై కేసు నమోదు

ప్రజాశక్తి-తోట్లవల్లూరు: తోట్లవల్లూరు గ్రామానికి చెందిన గొల్లపల్లి కపాబాయమ్మ తన కుమార్తె తలకటూరి మల్లేశ్వరి కనిపించడం లేదని ఇచ్చిన ఫిర్యాదుపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై పీ విశ్వనాథ్ సోమవారం తెలిపారు. తన కుమార్తె మల్లేశ్వరిని ఉయ్యూరు మండలం, గండిగుంట గ్రామానికి చెందిన సురేష్‌కి ఇచ్చి 12 సంవత్సరాల క్రితం వివాహం జరిపించామని, భార్య భర్తల ఇద్దరికీ మనస్పర్ధల రావడం వల్ల ఐదు నెలలగా తన కుమార్తె పుట్టింటి వద్దనే ఉంటుందని బాధితురాలు తెలిపింది. ఈనెల 15వ తేదీ రాత్రి నుంచి తన కుమార్తె కనబడటంలేదని ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ తెలిపారు.

మా నాయకుడు సూర్యనారాయణే

రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల సంఘం జిల్లా కమిటీ

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా): ఎపి ప్రభుత్వ ఉద్యోగుల సంఘం ఎటువంటి విభజన రాలేదని, కె.ఆర్.సూర్యనారాయణే తమ నాయకుడని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం జిల్లా కమిటీ తరపున అధ్యక్ష, కార్యదర్శులు రాము, టి.వరప్రసాద్ తెలిపారు. సోమవారం సంఘ కార్యాలయంలో నిర్వహించిన విలేఖర్ల సమావేశంలో వారు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం ఎటువంటి విభజన కాలేదన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘ రాష్ట్ర అధ్యక్షులుపై జి.ఆస్కార్‌రావు ఆరోపణలు చేస్తూ సంఘంలో విభజన వచ్చినట్లు మీడియాలో వార్తలు వస్తున్నాయని అవన్నీ అవాస్తవాలన్నారు. జిల్లా కార్యవర్గ సభ్యులతో పాటు సాధారణ సభ్యులంతా కెఆర్ సూర్యనారాయణ నాయకత్వంలోనే ఉంటామని పేర్కొంటూ కెఆర్

సూర్యనారాయణకు సంపూర్ణ మద్దతు ప్రకటించడం జరిగిందన్నారు. జిల్లా కార్యవర్గ సభ్యులతో సంప్రదించి, సాధారణ సభ్యుల అభిప్రాయాలు పరిగణనలోకి తీసుకుని జిల్లా మొత్తం ఏకగ్రీవంగా రాష్ట్ర అధ్యక్షులు కెఆర్ సూర్యనారాయణ నిర్ణయాలకు సంపూర్ణ మద్దతు తెలుపుతున్నట్లు ప్రకటిస్తున్నామన్నారు. ఈ సమావేశంలో జిల్లా కోశాధికారి బి సురేష్ నాయక్, ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎస్ రాంబాబు, ఉపాధ్యక్షులు సాయిరాం నాయక్, పవన్, సూరిబాబు, బ్రహ్మానంద బాబు, శివరామకృష్ణ పాల్గొన్నారు.

పింఛన్ల పంపిణీలో అలసత్వం వద్దు : కలెక్టర్

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా): పింఛన్ల పంపిణీలో అలసత్వం ప్రదర్శించిన నిర్లక్ష్యంగా వ్యవహరించిన కఠిన చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ డికె బాలాజీ హెచ్చరించారు. సోమవారం స్థానిక జిల్లా పరిషత్ కన్వెన్షన్ హాల్లో ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ అధికారులకు నిర్వహించిన అవగాహన సదస్సు కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొని అధికారులకు దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా కలక్టర్ మాట్లాడుతూ ఆగస్టు ఒకటవ తేదీన పింఛన్ల పంపిణీ కార్యక్రమం సజావుగా జరిగే విధంగా అవసరమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. గత నెల పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో కొన్ని మండలాల అధికారులు, సచివాలయ ఉద్యోగులు అలసత్వం ప్రదర్శించారని, ఈసారి అలాంటి నిర్లక్ష్యాన్ని సహించేది లేదని, పంపిణీ కార్యక్రమాన్ని సజావుగా చేపట్టాలని ఆదేశించారు. ఎవరైనా అలసత్వం ప్రదర్శించిన, నిర్లక్ష్యంగా వ్యవహరించిన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పంపిణీకి ముందు రోజు గ్రామం లేదా పట్టణంలోనే తప్పనిసరిగా ఉండాలని, వారి పరిధిలోని లబ్ధిదారుల జాబితా ప్రకారం రూట్ మ్యాప్‌ను రూపొందించుకొని ప్రణాళిక బద్ధంగా పంపిణీ చేపట్టాలన్నారు. పంపిణీ కార్యక్రమం ఉదయం నుంచే ప్రారంభించడం ద్వారా సర్వర్‌పై ఒత్తిడి ఉండదని, యాప్‌లో సాంకేతిక సమస్యలు తలెత్తే అవకాశం ఉండదన్నారు. గన్నవరం మండలంలోని కొత్తగూడెం సచివాలయానికి చెందిన వెల్ఫేర్ అసిస్టెంట్ ఉద్యోగి అయిన కే పావని ఎనిమిది నెలల గర్భిణీ అయినప్పటికీ ఉదయం నాలుగు గంటల నుంచే పింఛన్లను పంపిణీ చేసి 99 శాతం పూర్తి చేసి అందరికీ ఆదర్శంగా నిలిచిందని, పావనితో పాటు ఎంపీడీవో సత్య కుమార్‌ను కలెక్టర్ అభినందించారు. ఆ అంకితభావం ప్రతి ఒక్కరూ కలిగి ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈవో ఆనంద్ కుమార్, డిఆర్డిఏ ఇంచార్జ్ పిడి నాగేశ్వర నాయక్, మచిలీపట్నం మున్సిపల్ కమిషనర్ బాపిరాజు పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజనం పరిశీలన

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా): శిక్షా సప్తాహ్ కార్యక్రమంలో భాగంగా"శుభదిన్ భోజన్"నేపథ్యంలో సోమవారం స్థానిక కాలేఖన్ పేట మున్సిపల్ హై స్కూల్‌లో జిల్లా విద్యాశాఖాధికారి తాహేరా సుల్తానా మధ్యాహ్న భోజనాన్ని రుచిచూసి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా విద్యాశాఖాధికారి మాట్లాడుతూ శిక్షా సప్తాహ్" కార్యక్రమంలోని చివరి రోజైన ప్రతి పాఠశాలలో "తిథి భోజన్ (శుభ్ దిన్ భోజన్)" ను దాతల యొక్క సహకారంతో జిల్లా లోని పాఠశాలల్లో విజయవంతంగా నిర్వహించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో సహాయ సంచాలకులు వి.మనోహర్ నాయక్, ఉప విద్యాధికారి బి. శేఖర్ సింగ్, మండల విద్యా శాఖాధికారులు, ఆఫీసు సిబ్బంది పాల్గొన్నారు.

పాఠ్యపుస్తకాలు విద్యార్థులకు అందజేయాలి

ఉమ్మడి కృష్ణా జిల్లాలో ప్రభుత్వ జూనియర్ కాలేజీ, కేజీబీవీ - ఎపిఎంఎస్, ఎపిఆర్ఈఐఎస్ హైస్కూల్ ప్లస్ ప్రభుత్వ కాలేజీలలో చదువుతున్న మొదటి మరియు రెండో సంవత్సర విద్యార్థులకు ప్రభుత్వం వారు ఉచితంగా పాఠ్య పుస్తకములు అందజేసియున్నారని జిల్లా విద్యాశాఖాధికారి తాహెర సుల్తానా తెలిపారు. ఇప్పటికే పాఠ్య పుస్తకములు జిల్లాలో గల సంబంధిత విద్యా కానుక కేంద్రాలకు ఏపీఎస్ఆర్టీసీ కార్గో బస్సుల ద్వారా పంపించడం జరిగిందని అలాగే మండల విద్యాశాఖాధికారులు సదరు పుస్తకాలను సంబంధిత హై స్కూల్ హెచ్ఎం మరియు కాలేజ్ ప్రిన్సిపాల్స్‌కు పంపించారని, సంబంధిత హెచ్ఎం, ప్రిన్సిపాల్స్ సదరు పాఠ్యపుస్తకములు విద్యార్థులకు వెంటనే అందజేయవలెను. ఏ కాలేజీకైనా పాఠ్య పుస్తరాలు రాకపోతే ఆ వివరాలను సంబంధిత మండల విద్యాశాఖ అధికారి ద్వారా లేఖతో వివరములను మేనేజర్, ప్రభుత్వ పాఠ్య పుస్తకముల విక్రయశాల, విజయవాడ వారికి తెలియజేసి పుస్తకాలు పొందాలని తెలిపారు.

మధ్యాహ్న భోజనాన్ని పరిశీలిస్తున్న డిఇఒ

కిడ్నీ బాధితునికి ఆర్థిక సాయం

ప్రజాశక్తి-మోపిదేవి: రెండు కిడ్నీలు పాడై గడిచిన మూడు సంవత్సరాలుగా మంచానికి పరిమితమైన పెద్దప్రోలు శివారు ప్రశాంత్ నగర్ కాలనీ వాసి కాకర్లమూడి రాజేష్‌కు పారిశ్రామికవేత్త విక్కుర్తి శ్రీనివాస్ రూ.10 వేలు ఆర్థిక సాయం అందించారు. రాజేష్ రెండు కిడ్నీలు చెడిపోవడంతో మూడు సంవత్సరాలుగా డయాలసిస్ చేయించుకుంటున్నారు. కుంటుంబ సంపాదన మొత్తం రాజేష్ వైద్యానికే ఖర్చయి పోతూ ఉండటంతో కుటుంబ పరిస్థితి దుర్భరంగా మారింది. ఈ విషయాన్ని పెదప్రోలు గ్రామానికి చెందిన యువత విక్కుర్తి శ్రీనివాస్ దృష్టికి తీసుకురాగా వెంటనే స్పందించిన ఆయన రాజేష్ కుటుంబ అవసరాల కోసం ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో విక్కుర్తి రాంబాబు, పులిగడ్డ చంద్ర, పున్నయ్య చౌదరి, బర్మా శ్రీనివాసరావు, స్థానికులు కాకి అశోక్, గుడపాటి నాగ శ్రీను, కాకి నాంచారయ్య, తూము రాజేష్, డోక్క సురేష్, బాబూజీ పాల్గొన్నారు.

విద్యుద్ఘాతంతో మూడు గేదెలు మృతి

ప్రజాశక్తి-కోడూరు: విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా పశువుల చావిడి దగ్ధమైన సంఘటన కోడూరు ఒకటో వార్డులో చోటుచేసుకుంది. సోమవారం తెల్లవారుజామున రెండు గంటల సమయంలో గ్రామానికి చెందిన కోట రాంబాబు పశువుల చావిడిలో ఒక్కసారిగా మంటలు చెలరేగి లోపల ఉన్న మూడు గేదెలు మృతిచెందాయి. అదే సమయంలో కరెంట్ పోవడంతో మంటలను గమనించిన రాంబాబు ఒక గేదెను సురక్షితంగా బయటకు తీశారు. సుమారు రూ. 2 లక్షల వరకు నష్టం వాటిల్లినట్లు రాంబాబు తెలిపారు.

కోడూరు ఇన్చార్జి తహశీల్దార్‌గా పద్మప్రియ

ప్రజాశక్తి-కోడూరు: కోడూరు మండల ఇన్చార్జి తహశీల్దార్‌గా పద్మప్రియ సోమవారం బాధ్యతలు చేపట్టారు. కోడూరు తాసిల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తాసిల్దార్‌గా పనిచేస్తున్న పద్మప్రియను ఇన్‌ఛార్జి తహసీల్దారుగా నియమించారు. ఇప్పటివరకు ఎన్నికల విధుల్లో భాగంగా కోడూరు తాసిల్దార్‌గా వచ్చిన టి.శ్రీనివాసరావు అల్లూరి సీతారామరాజు జిల్లాకు బదిలీ అయ్యారు.

డ్రైన్ పనులు పరిశీలన

ప్రజాశక్తి-గుడివాడ: ఎమ్మెల్యే వెనిగండ్ల రాము ఆదేశాలతో సోమవారం స్థానిక 11వ వార్డులో ఐ లవ్ గుడివాడ కార్యక్రమంలో భాగంగా మున్సిపల్ శానిటేషన్ సిబ్బందితో స్పెషల్ డ్రైవ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక టిడిపి నాయకులు సయ్యద్ జబిన్, కరిముల్లా, పట్టపు చిన్న, ఇర్ఫాన్, సుబానీ, బాబు, అబ్దుల్లా, బాబావలి పాల్గొన్నారు.

యువత 'మత్తు'కు దూరంగా ఉండాలి : డిఎస్‌పి

ప్రజాశక్తి-గుడివాడ: మత్తు పదార్థాలకు యువత దూరంగా ఉండాలని, అలాంటి మహమ్మారిని తరిమి కొట్టడంలో ప్రతి ఒక్కరు చైతన్యవంతులు కావాలని గుడివాడ డిఎస్పి శ్రీకాంత్ పేర్కొన్నారు. సోమవారం స్థానిక ఎన్‌జివో హోమ్‌లో ట్రాఫిక్ ఏఎస్ఐ రత్నరాజు ఆధ్వర్యంలో ఆటో డ్రైవర్లకు ట్రాఫిక్‌పై అవగాహనా సదస్సు, ఆటో డ్రైవర్ల కుటుంబంలోని ఉత్తమ విద్యార్థులకు బహుమతులను పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డియస్‌పి శ్రీకాంత్ మాట్లాడుతూ పోలీసులు, ప్రజల పరస్పర సహకారంతో గుడివాడ పట్టణంలో మత్తు పదార్థాల మహమ్మారిని తరిమికొట్టాలన్నారు. మత్తు పదార్థాల వినియోగం వల్ల జరిగే నష్టాలపై అవగాహనా సదస్సు, నియంత్రణకు పోలీస్ శాఖ తీసుకుంటున్న చర్యలను వివరించారు. అనంతరం బీటెక్ మొదటి సంవత్సరంలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన ఆటో డ్రైవర్ల పిల్లలకు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఒక్కొక్కరికి ఐదు వేల రూపాయల నగదు ప్రోత్సాహకాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో వన్‌టౌన్, టూటౌన్ సిఐలు ఎల్ రమేష్, నాగ దుర్గారావు, పోలీస్ సిబ్బంది, ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు.

మైలవరం నియోజకవర్గ అభివృద్ధికి రూ. 22.5 కోట్లు

మైలవరంలోని పార్టీ కార్యాలయంలో మాట్లాడుతున్న వసంత

ప్రజాశక్తి - మైలవరం : మైలవరం నియోజకవర్గ అభివృద్ధికి రూ.23.5 కోట్లు నిధులు మంజూరైనట్లు స్థానిక శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణ ప్రసాద్ పేర్కొన్నారు. స్థానిక శాసనసభ్యులు కార్యాలయంలో సోమవారం ఎన్డీఏ కూటమి నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వివిధ గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం నుంచి మంజూరైన నిధులను వినియోగిస్తామని పేర్కొన్నారు. మైలవరం, జి.కొండూరు, రెడ్డిగూడెం, ఇబ్రహీంపట్నం మండలాలకు రూ.5 కోట్లు, విజయవాడ రూరల్ మండలానికి రూ.2.5 కోట్లు నిధులను కేటాయించినట్లు పేర్కొన్నారు. వీటితో సిసి రోడ్లు, డ్రైన్లు నిర్మించనున్నట్లు తెలిపారు.

రెడ్డిగూడెం మండలానికి రూ.5 కోట్లు మంజూరు

రెడ్డిగూడెం: రెడ్డిగూడెం మండలంలో మౌలిక వసతుల కల్పనకు రూ.5 కోట్ల ప్రభుత్వ నిధులు మంజూరయ్యాయని, వీటిని ప్రాధాన్యత క్రమంలో ఆయా సమస్యల పరిష్కారానికి కేటాయిస్తామని మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాదు అన్నారు. కొత్త రెడ్డిగూడెంలో ఎన్‌డిఎ కూటమి నాయకులు, అధికారులతో ఆయన ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ముందుగా దివంగత నేత అన్న ఎన్టీ రామారావు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళ అర్పించారు. ఎంఎల్ఎ మాట్లాడుతూ అధికారుల బదిలీలు పూర్తయిన తర్వాత మౌలిక వసతుల కల్పనకు పూర్తిస్థాయిలో దృష్టి కేంద్రీకరిస్తామని పేర్కొన్నారు. మైలవరం, రెడ్డిగూడెం మండలాలకు సంబంధించి విశ్రాంత హౌసింగ్ డిఇ నాగమల్లేశ్వరరావును మైలవరంలోని కార్యాలయం ప్రతినిధిగా నియమిస్తున్నట్లు పేర్కొన్నారు. కందులపాడు నుంచి నాగులూరు వరకు విస్తరణతో కూడిన రహదారి అభివృద్ధికి రూ.42 కోట్ల నిధులు మంజూరయ్యాయని టెండర్, అగ్రిమెంట్ పూర్తయినా బిల్లులు చెల్లించక కాంట్రాక్టర్ పనులు ప్రారంభించలేదన్నారు. ఇప్పుడు తాజాగా నాగులూరు నుంచి మద్దులపర్వ వరకు కూడా బీటీ రోడ్డు విస్తరణకు ప్రతిపాదనలు సిద్ధం చేసి రహదారి అభివృద్ధి పూర్తి స్థాయిలో చేపట్టేందుకు కృషి చేస్తున్నట్లు వెల్లడించారు.

దుర్గమ్మకు పలుచోట్ల నుండి సారె

ప్రజాశక్తి - వన్‌టౌన్ : శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం, ఇంద్రకీలాద్రి దుర్గమ్మకు పవిత్ర సారె ఆలయ ఇంజినీరింగ్ విభాగం అధికారులు సోమవారం సమర్పించారు. ఆషాఢ మాసం సందర్భంగా దేవస్థానంలో ఆలయ ఇంజినీరింగ్ విభాగం వారు ప్రతి సంవత్సరంలా అమ్మవారికి పవిత్ర సారె సమర్పించే కార్యక్రమంలో భాగంగా ఆలయ ఇంజినీరింగ్ విభాగం ఆహ్వానం మేరకు డిప్యూటీ కలెక్టర్, ఆలయ కార్యనిర్వాహణాధికారి కె.ఎస్.రామారావు విచ్చేయగా ఇంజినీరింగ్ విభాగం అధికారులు వీరికి స్వాగతం పలికి దుశ్శాలువతో సత్కరించారు. అనంతరం వీరు కుటుంబసభ్యులతో కలిసి ఊరేగింపుగా కనకదుర్గ నగర్ మీదుగా ఆలయానికి చేరుకున్నారు. ఆలయ అధికారులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి దర్శనం కల్పించారు. ఉత్సవ విగ్రహం వద్ద ఆలయ అర్చకులు ఆశీర్వాదం అందజేశారు. ఆలయ స్థానాచార్యులు విష్ణుభట్ల శివప్రసాద శర్మ, ఉపకార్యనిర్వాహణాధికారి లీలాకుమార్, కార్యనిర్వాహక ఇంజినీర్ లింగం రమాదేవి, డిఇలు కోటేశ్వరరావు, రవీంద్రనాథ్ ఠాగూర్, ఏఈఈలు బొప్పన అశోక్ కుమార్, సిహెచ్.సునీల్, మస్తానయ్య, మాదాల విజయ కృష్ణ, ఇతర సిబ్బంది పాల్గొన్నారు. శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానం, ద్వారకా తిరుమల నుండి ఇంద్రకీలాద్రి పైనున్న శ్రీ కనకదుర్గ అమ్మవారికి పవిత్ర సారె సమర్పించుటకు గాను ద్వారకా తిరుమల ఆలయ ప్రధానార్చకులు భాను, సహాయ కార్య నిర్వాహణాధికారి దుర్గ రావు, బృందం అమ్మవారికి ఆషాఢ సారె సమర్పించుటకు విచ్చేశారు. వారికి ఆలయ కార్యనిర్వహణాధికారి కె.ఎస్.రామారావు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. అనంతరం వీరు దర్శనం చేసుకొని సారె సమర్పించారు. వీరికి ఆలయ వేదపండితులు వేదాశీర్వచనం చేయగా, ఇఇ, ప్రసాదం, శేషవస్త్రం, చిత్రపటం అందజేశారు. అనంతరం ద్వారకాతిరుమల దేవస్థానం వారు దుర్గగుడి కార్యనిర్వాహణాధికారిని సత్కరించి, శ్రీ స్వామి వారి దేవస్థానం శేషవస్త్రం, ప్రసాదం, చిత్రపటాలు అందజేశారు.

న్యాయవాదులు విధుల బహిష్కరణ

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : ఒక కేసుకు సంబంధించి ముద్దాయిల తరుపున మాట్లాడేందుకు వెళ్లిన బెజవాడ బార్ అసోసియేషన్ సభ్యుడు ఒగ్గు గవాస్కర్‌పై కేసు బనాయించడాన్ని నిరసిస్తూ సోమవారం న్యాయవాదులు విధులు బహిష్కరించారు. బెజవాడ బార్ అసోసియేషన్ పిలుపు మేరకు ఒగ్గు గవాస్కర్ ఈ నెల 26న ముద్దాయిల తరుపున మాట్లాడడానికి వెళ్లారని న్యాయవాదులు తెలిపారు. మంగళగిరి రూరల్ పోలీస్ స్టేషన్లో పాత కేసు 2021లో యు/ఎస్ 307 ఐపిఎ కేసుకు సంబంధించి 2021లో జరిగిన సంఘటనలో పోలీసులు అక్రమంగా గవాస్కర్ పేరు ఇంప్లిట్ చేసి కోర్టులో మెమో దాఖలు చేశారన్నారు. విధులు బహిష్కరించిన వారిలో బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ అన్నేపాగ సుందర్‌రావు, సెక్రెటరీ దామాల సంతోషం, ట్రెజరర్ మెట్టెల ఆంజనేయులు, కార్యవర్గ సభ్యులు బాణావత్ గాంధీ, జగజీవన్ రావ్, మాజీ బార్ అధ్యక్షులు బి.వెంకటరామయ్య, సత్య శ్రీనివాసరావు, ఎ.కాంతారావు, సీనియర్ న్యాయవాదులు కె.నరసింహారావు, జి.లక్ష్మీనారాయణ, జె.శ్రీనివాసరావు, బసవరాజు, ఆరేపల్లి వెంకటేశ్వర్లు, జూనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు.

కొర్లమండలో సిపిఎం నాయకుల పర్యటన

ప్రజాశక్తి - విస్సన్నపేట : ప్రజలు అధికంగా జ్వరాల బారిన పడుతున్న కొర్లమండలో సోమవారం సిపిఎం మండల కమిటీ నాయకులు పర్యటించారు. కొద్దిరోజులుగా విష జ్వరాలతో పోరాడుతున్న ప్రజల ఆరోగ్య సమస్యలు తెలుసుకునేందుకు వారు పర్యటించారు.

వైద్య సిబ్బంది నుండి వివరాలు సేకరిస్తున్న దృశ్యం

అనంతరం క్యాంపు నిర్వహిస్తున్న తెల్లదేవరపల్లి హాస్పిటల్ పిహెచ్ మండల ఆరోగ్య అధికారి డాక్టర్ శ్రీనివాసరావును అడిగి అక్కడ ఆరోగ్య పరిస్థితి తెలుసుకున్నారు. ప్రస్తుతం అందరి పరిస్థితి నిలకడగా ఉందని ఇబ్బంది లేదని తెలిపారు. ప్రస్తుతం మండలంలో ఆరు గ్రామాల్లో క్యాంపు నడుస్తుందని ప్రజలు వైద్య సేవలను వినియోగించుకోవాలని హాస్పటల్లో అన్ని టెస్టులు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. అనంతరం సిపిఎం మండల కార్యదర్శి నాగరాజు మాట్లాడుతూ మండలంలో పారిశుధ్య చర్యలు వేగంగా చేపట్టాలన్నారు. గ్రామాల్లో నాణ్యమైన బ్లీచింగ్ పిచికారి చేయాలని అన్నారు. పారిశుధ్య చర్యలకు నిధులు వెంటనే కేటాయించాలని పంచాయతీరాజ్ శాఖను డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు మేకల జ్ఞానరత్నం గద్దల రామకృష్ణ, ధనలక్ష్మి, హెల్త్ సూపర్వైజర్, వీరభద్రరావు, ఎఎన్ఎంలు, ఎంఎల్ హెచ్‌పిలు ఆశ వర్కర్‌లు పాల్గొన్నారు.

వృద్ధుడికి ఎస్ఐ చొరవతో షెడ్డు ఏర్పాటు

ప్రజాశక్తి - వత్సవాయి : పోలీస్‌స్టేషన్ సెంటర్‌లో చెప్పులు కుట్టుకుంటూ జీవిస్తున్న ఉప్పర కృష్ణకు వత్సవాయి ఎస్ఐ అభిమన్య తన సొంత నిధులతో షెడ్ ఏర్పాటు చేసి తన మంచి మనసును చాటుకున్నారు. వత్సవాయిలో పది సంవత్సరాలుగా అదే గ్రామానికి చెందిన ఉప్పర కృష్ణ చెప్పులు కుట్టుకుంటూ జీవిస్తున్నాడు. 61 సంవత్సరాల వయసులో తన కుటుంబం కోసం కష్టపడుతున్న ఆ వృద్ధుడు వర్షంలో సైతం నీడ లేక ఇబ్బంది పడుతుం డటంతో చలించిపోయిన ఎస్ఐ అభిమన్య ఈ షెడ్‌ను ఏర్పాటు చేయించారు. గ్రామస్తులు, స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.

ఇసుక స్టాక్ పాయింట్ వద్ద ఘర్షణ

ప్రజాశక్తి - కంచికచర్ల : కంచికచర్ల మండలం కీసర ఇసుక స్టాక్ పాయింట్ వద్ద ఇసుక లోడింగ్ విషయంలో ట్రాక్టర్ డ్రైవర్లు, లారీ డ్రైవర్ మధ్య వివాదం తలెత్తి ఒకరిపై ఒకరు దాడులు చేసుకున్నారు. ఇసుక లోడింగ్ కోసం ఆదివారం రాత్రి వచ్చిన లారీలకు సీరియల్‌గా లోడింగ్ చేసేందుకు అధికారులు టోకెన్లు జారీ చేశారు. సోమవారం లారీలకు లోడింగ్ చేస్తుండగా, కీసర గ్రామానికి చెందిన వేల్పుల వెంకట్రావు, పలువురు ట్రాక్టర్ డ్రైవర్లు ముందుగా తమ ట్రాక్టర్లకు లోడింగ్ చేయాలంటూ పట్టుబట్టి లారీలకు అడ్డంగా తమ ట్రాక్టర్లు పెట్టారు. దీంతో డ్రైవర్ల మధ్య వివాదం తలెత్తింది. మాటామాటా పెరిగి లారీ డ్రైవర్, ట్రాక్టర్ నిర్వాహకునిపై చేయి చేసుకున్నాడు. దీంతో కీసర గ్రామానికి చెందిన వైసిపి నాయకుడు వేల్పుల రమేష్, పలువురు స్థానిక ట్రాక్టర్ డ్రైవర్లు సంఘటనా స్థలానికి చేరుకొని లారీ డ్రైవర్‌ను చితక బాదారు. స్థానిక ఎస్ఐ సిబ్బంది హైమావతి, డిప్యూటీ తహశీల్దార్ నాగుల్ మీరా ఇరువర్గాలను చెల్లాచెదురు చేశారు. అయితే పోలీసుస్టేషన్‌లో ఎటువంటి ఫిర్యాదు నమోదు కాలేదు.

లారీ ఢీకొని వృద్ధుడు మృతి

ప్రజాశక్తి - కంచికచర్ల : కంచికచర్ల మండలం పెండ్యాలలో లారీ వెనుక నుండి ఢీకొన్న సంఘటనలో వృద్ధుడు మృతి చెందాడు. కంచికచర్ల పోలీసులు అందించిన సమాచారం మేరకు పెండ్యాల గ్రామానికి చెందిన షేక్ షాబుద్దీన్ (85) ఆదివారం రాత్రి రహదారి పక్కన బహిర్భూమికి వెళ్ళాడు. ఆ సమయంలో గ్రామానికి చెందిన ఒక లారీ డ్రైవర్ వేరే చోట సిమెంట్ అన్లోడ్ చేసి, గ్రామంలో లారీని రోడ్డు వెంట పార్కు చేసేందుకు వచ్చి, రివర్స్ చేస్తుండగా గమనించక బహిర్భూమికి వెళ్తున్న వృద్ధుని ఢీకొన్నాడు. దీంతో గాయాలైన షాబుద్దీన్‌ను తొలిత నందిగామ తరలించి అక్కడ నుంచి మంగళగిరి ఎయిమ్స్‌కు తరలించి వైద్యం చేస్తుండగా సోమవారం మృతి చెందాడు. మృతుడు షంషుద్దీన్‌కు నలుగురు కుమారులు ఒక కుమార్తె ఉన్నారు. ప్రస్తుతం కుమారుని వద్ద ఉంటున్నాడు. ఈ మేరకు కంచికచర్ల పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

పుస్తకాలు, మొక్కలు పంపిణీ

ప్రజాశక్తి - వత్సవాయి : మండలం, ఇందుగుపల్లి గ్రామానికి చెందిన నాయిని వెంకటపతి జ్ఞాపకార్థంగా వారి కుమారుడు నాయిని నరసింహారావు గ్రామంలో మండల పరిషత్ స్కూల్‌లో పిల్లలకు నోట్ బుక్స్, పెన్నులు, 150 పూల మొక్కలను ఎంఎల్ఎ శ్రీరాం రాజగోపాల్ తాతయ్య సోదరులు శ్రీరాం సాయి ప్రసాద్ చేతుల మీదుగా పంపిణీ చేశారు. అనంతరం స్కూల్లో తమ చేతుల మీదుగా మొక్కలను నాటారు. గ్రామ సర్పంచ్ మొల కృష్ణారావు, ఎంపిటిసి చావా నాగేశ్వరరావు, నరసింహారావు, శ్రీను, ప్రధానోపాధ్యాయులు పూర్ణయ్య, పాల్గొన్నారు.

ఎంఎల్ఎ కొలికపూడి పర్యటన

ప్రజాశక్తి - తిరువూరు : ఎంఎల్ఎ కొలికపూడి శ్రీనివాసరావు సోమవారం రాత్రి పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి మెయిన్ రోడ్డులో పర్యటించారు. మధిర రోడ్డు నుండి ప్రధాన రహదారికి ఇరువైపులా ఉన్న ఆక్రమణలను పరిశీలించారు. ఈ సందర్భంగా దేవాదాయ శాఖ అనుమతులు లేకుండా, టౌన్ ప్లానింగ్ అప్రూవల్ లేకుండా వాటర్ ట్యాంక్ రోడ్డులో నిర్మిస్తున్న భారీ షాపింగ్ కాంప్లెక్స్‌ను పరిశీలించారు. కాంప్లెక్స్ నిర్మిస్తున్న కౌన్సిలర్ భర్త దారా శ్రీనివాసరావును అనుమతులున్నాయా అని ఎంఎల్ఎ ప్రశ్నించారు. ఇది తమ పూర్వీకుల నుండి సంక్రమించిన స్థలం అని, దేవాదాయ శాఖకు సంబంధించినది కాదని, ధర్మకర్తగా కోర్టు నుండి అనుమతి పొందానని ఆయన చెప్పారు. టౌన్ ప్లానింగ్ అప్రూవల్ ఉందా అని ఎమ్మెల్యే అడగగా తీసుకోలేదని, తీసుకోవాలని తెలిపారు. తీసుకోకుండా కట్టుకుండా కదా అని ఎమ్మెల్యే ప్రశ్నించారు. అనంతరం రాజుపేట వరకు ఆక్రమణలు పరిశీలించుకుంటూ వెళ్లారు.

మృతదేహంతో ఆందోళన

ప్రజాశక్తి - కంచికచర్ల : మండలం పరిటాల గ్రామ తాపీ మేస్త్రి షేక్ బుడే మృతిపై అనుమానాలు చేస్తూ రహదారిపై సోమవారం సాయంత్రం బుడే మృతదేహంతో బంధువులు ఆందోళన చేపట్టారు. కంచికచర్ల పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం పరిటాల గ్రామంలో షేక్ ఉద్దండు సైదా (బుడే 29) తాపీ మేస్త్రిగా జీవనం కొనసాగిస్తున్నాడు. బుడే కు భార్య ఇద్దరు పిల్లలున్నారు. తరచుగా మద్యం సేవిస్తూ భార్యతో గొడవలు పడుతూ ఉండేవాడు. ఆదివారం సాయంత్రం బుడే తన ఇంటిలో ఫ్యాన్‌కు చున్నితో ఉరివేసుకొని మృతి చెందాడు. బుడే ది ఆత్మహత్య, సహజ మరణం కాదని, బుడెను కొందరు హత్య చేశారని బంధువులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ట్రాఫిక్ నిలిపివేయడంతో విషయాన్ని తెలుసుకున్న మండల టిడిపి అధ్యక్షులు కోగంటి బాబు, కంచికచర్ల పోలీసులు పరిటాల చేరుకొని, ఆందోళన చేపడుతున్న వారితో చర్చించి, బుడే మరణానికి కారకులు ఎవరైనా ఉంటే వారికి కఠిన శిక్ష పడేలా చూస్తామని హామీ ఇవ్వటంతో ఆందోళనను విరమించి అంత్యక్రియలను నిర్వహించేందుకు అంగీకరించారు. కంచికచర్ల పోలీసులు అనుమానాస్పద మృతిగా కేసు దర్యాప్తు చేస్తున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం నందిగామ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

డప్పు కళాకారుల సమస్యలు పరిష్కరించాలి

ప్రజాశక్తి - వత్సవాయి : డప్పు కళాకారుల సమస్యలు పరిష్కరించాలని సంఘం ఆధ్వర్యంలో తహశీల్దార్ ఎం.సూర్యారావుకు సోమవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా డప్పు కళాకారుల సంఘం జిల్లా కార్యదర్శి ఎం.కుటుంబరావు మాట్లాడుతూ అర్హులైన డప్పు కళాకారులకు వయసుతో సంబంధం లేకుండా గుర్తింపు కార్డులు ఇవ్వాలన్నారు. జిల్లాలో రాజకీయ కారణాలతో ఆపిన పెన్షన్ పునరుద్ధం చాలని, పెన్షన్ రూ.6వేలివ్వాలని 40 సంవత్సరాలు పరిమితిగా తీసుకొని పెన్షన్ మంజూరు చేయాలని కోరారు. డప్పు నైపుణ్య శిక్షణ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో డప్పు కళాకారుల సంఘం మండల అధ్యక్షులు జి.ఆదామ్, బాబు, ప్రభాకర్, దాసు, దానియేలు వెంకట రత్నం, బెంజిమెన్, సులేమాన్, సిఐటియు నాయకులు బి.రాము పాల్గొన్నారు.

భోజనం ప్లేట్లు బహూకరణ

ప్రజాశక్తి - మైలవరం : లైన్స్ క్లబ్ ఆఫ్ మైలవరం ట్రెజరర్ లయన్ కొల్లి నాగప్రసాద్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని సోమవారం పొందుగల రోడ్డులోని నెంబర్ 4 తర్వాత పాఠశాల విద్యార్థులకు భోజనపు ప్లేట్లను బహూకరించారు. అనంతరం స్థానిక భవిత సెంటర్లోని మానసిక వికలాంగ విద్యార్థులకు అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా జోన్ ఛైర్మన్ జెట్టి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ మైలవరం లైన్స్‌క్లబ్ ద్వారా పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. డయాలసిస్ సెంటర్ల ఏర్పాటు చేసి కిడ్నీ పేషెంట్లకు సహకారం అందిస్తున్నా మన్నారు. ఈ కార్యక్రమంలో లైన్స్ క్లబ్ ఆఫ్ మైలవరం సెక్రటరీ చనుమోలు నాగభూ షణం, లయన్స్ క్లబ్ సభ్యులు తిమ్మన దినేష్ బాబు, పబ్బిశెట్టి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

పి.జి కంప్యూటర్ సైన్స్ విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి - ఎడ్యుకేషన్ : ఆంధ్రా లయోలా కళాశాల నిర్వహించిన రాష్ట్ర స్థాయి పోటీలలో "సమీక్షా-2024"లో పి.జి కంప్యూటర్ సైన్స్ విద్యార్థులు పాల్గొని ప్రతిభ చూపారని పీబీ సిద్ధార్థ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ మేకా రమేష్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 26, 27 తేదీల్లో జరిగిన రాష్ట్ర స్థాయి విద్యార్థుల సమ్మేళనంలో తమ కళాశాలలోని కంప్యూటర్ సైన్స్‌లో ఎం.సి.ఎ ప్రథమ సంవత్సరం చదువుతున్న విద్యార్థులు ఎ.ఎన్. శివకుమార్, ఐ.శివాజీ, ఎన్.రూపేష్‌కు 'టెక్నికల్ క్విజ్'లో ప్రథమ బహుమతి లభించిందని తెలిపారు. ఎం.ఎస్.సి డేటా సైన్స్ ప్రథమ సంవత్సరం చదువుతున్న ఎం.శ్రీయకు 'బ్లైండ్ టెక్' విభాగంలో ప్రథమ బహుమతి, ఎం.ఎస్.సి డేటా సైన్స్ ప్రథమ సంవత్సరం చదువుతున్న కె.గాయత్రీకి 'కోడింగ్ అండ్ డీబగ్' విభాగంలో ద్వితీయ బహుమతి, ప్రథమ సంవత్సరం చదువుతున్న ఎస్.పవిత్ర, వి.దేవిశ్రీలకు 'బెస్ట్ ఫ్రమ్ వేస్ట్' విభాగంలో ద్వితీయ బహుమతి లభించిందని పేర్కొన్నారు. విద్యార్థులను కళాశాల ప్రిన్సిపాల్ మేకా రమేష్, డీన్ ఆచార్య రాజేష్ సి.జంపాల, డైరెక్టర్ వేమూరి బాబూరావు, కంప్యూటర్ సైన్స్ విభాగాధిపతి డాక్టర్ టి.ఎస్.రవి కిరణ్, డేటా సైన్స్ విభాగాధిపతి డాక్టర్ కె.ఉదయ శ్రీ, కళాశాల అధ్యాపకులు అభినందించారు.

ప్రతిభ చూపిన విద్యార్థులతో ప్రిన్సిపల్, అధ్యాపకులు

'మీ కోసం'లో సమస్యలకు సత్వర పరిష్కారం

కృష్ణాజిల్లా కలెక్టర్ బాలాజీ

విద్యార్థులతో కలిసి భోజనం చేస్తున్న కలెక్టర్ బాలాజీ

ప్రజాశక్తి-అవనిగడ్డ, మోపిదేవి, ఘంటసాల

ప్రజా సమస్యలు సత్వర పరిష్కారానికి "మీకోసం" నిర్వహిస్తున్నామని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అన్నారు. అవనిగడ్డ తాసిల్దార్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ సోమవారం 'మీకోసం' కార్యక్రమం నిర్వహించి ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా ముఖ్య కేంద్రంలో ప్రతి సోమవారం మీకోసం నిర్వహించి ప్రజల నుండి అర్జీలు స్వీకరిస్తున్నామని, అయితే జిల్లాలో పలు ప్రాంతాల నుండి మచిలీపట్నం వచ్చి ప్రజలు అర్జీలు ఇవ్వడానికి పడుతున్న ఇబ్బందులు గమనించి జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్ ప్రతి సోమవారం ఒక్కో నియోజకవర్గంలో అందుబాటులో ఉండి, మీకోసం నిర్వహించి అర్జీలు స్వీకరించడానికి ప్లాన్ చేసినట్లు తెలిపారు. ఇందులో భాగంగా అవనిగడ్డలో మీకోసం నిర్వహించి అర్జీలు స్వీకరించినట్లు కలెక్టర్ తెలిపారు. వచ్చిన అర్జీలు పరిశీలించి సత్వరమే పరిష్కార చర్యలు తీసుకుంటామన్నారు. అనంతరం కలెక్టర్ స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల సందర్శించి మధ్యాహ్న భోజన పథకం అమలు తీరు పరిశీలించారు ఈరోజు విద్యార్థులకు మెనూ ప్రకారం వెజిటబుల్ ఫ్రైడ్ రైస్, రవ్వ కేసరి, చిక్కి, ఉడికించిన గుడ్డుతో కర్రీ పిల్లలకు వడ్డించగా, కలెక్టర్ విద్యార్థులతో కలిసి క్రింద కూర్చుని స్వయంగా ఆహార పదార్థాలను రుచి చూశారు. విద్యార్థులతో కొద్దిసేపు ముచ్చటించారు భోజనం ఎలా ఉందని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. అయితే కొంతమంది విద్యార్థులు ఇంటి వద్ద నుండి తమ భోజనం తెచ్చుకుని తినడం చూసి, కారణాలు అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులతో కలిసి కొద్దిసేపు ముచ్చటించి వారి భవిష్యత్తులో ఎలా ఎదగాలనుకుంటున్నారని అడిగి తెలుసుకుని, వారితో కలిసి ఫోటో దిగి వారిలో స్ఫూర్తిని నింపారు. ఇదే పాఠశాలలో కిచెన్ గార్డెన్స్ పరిశీలించారు. తోటకూర విత్తనాలు చల్లగా మొలకెత్తిన తోటకూర మొక్కలు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో అవనిగడ్డ తాసిల్దార్ నాగమల్లేశ్వరరావు, అవనిగడ్డ సిహెచ్సి సూపర్డెంట్ డాక్టర్ జయ కుమార్, వివిధ శాఖల మండల అధికారులు పాల్గొన్నారు.

మోపిదేవిలో అంగన్‌వాడీ కేంద్రం తనిఖీ

అనంతరం జిల్లా కలెక్టర్ మోపిదేవిలో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ఆవరణలో గల అంగన్వాడి కేంద్రాన్ని సందర్శించి, చిన్నారుల హాజరు పట్టి పరిశీలించారు. చిన్నారులకు అందిస్తున్న పాలు పోషకాహారం వివరాలు తెలుసుకుని వాటి స్టాకు రిజిస్టరు పరిశీలించారు చిన్నారుల శారీరక ఎదుగుదల పరిరక్షణకై వారి ఎత్తు, బరువు పరిశీలించి నమోదు చేసే రిజిస్టర్లు కూడా కలెక్టర్ క్షుణ్ణంగా పరిశీలించారు. చిన్నారుల ఎత్తు బరువు సరి చూసి కచ్చితంగా నమోదు చేయాలని అన్నారు. అదేవిధంగా వారి ఆరోగ్య సంరక్షణకు తగిన వైద్య పరీక్షలు చేయడంతో పాటు నిర్ణీత సమయంలో వ్యాక్సినేషన్ జరిపించి రిజిస్టర్లలో నమోదు చేయాలన్నారు.

ఘంటసాలలో డ్రైనేజీల పరిశీలన

అనంతరం కలెక్టర్ ఘంటసాల మండలం లక్ష్మీపురం వద్ద, మాజేరు వద్ద గుండేరు మేజర్ డ్రైన్ పరిశీలించారు. డ్రైనేజీలలో గుర్రపుడెక్క తూడు తొలగింపు పనులు ఎంతవరకు వచ్చాయో ఆరా తీశారు. గుండేరు మేజర్ డ్రైన్ అందులో కలిసే మైనర్ డ్రైన్ లలో గుర్రపుడెక్క, తూడు తొలగింపునకు ప్రభుత్వం రు.75 లక్షలు మంజూరు చేసిందని, పనులు పక్కాగా నిర్వహించాలని, పంట పొలాలు మునగకుండా రైతులకు సంపూర్ణంగా మేలు చేయాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. అనంతరం జీలగలగండి వద్ద అయినంపూడి డ్రెయిన్ పరిశీలించారు. అందులో కిక్కిస ఎక్కువగా వ్యాపించి నీటి ప్రవాహాన్ని అడ్డుకుంటున్నదని, దీని నిర్వహణకు అంచనాలు రూపొందించి ప్రభుత్వానికి సమర్పించినట్లు అధికారులు తెలుపగా, నిధులు మంజూరుకు ఉన్నతాధికారులతో మాట్లాడతామని కలెక్టర్ అన్నారు. ఇరిగేషన్ డియి రవికిరణ్, డ్రైనేజీ డిఈ పి.వెంకటేశ్వరరావు, ఏఈ హరీష్ కలెక్టర్‌తో ఉన్నారు.

ఆలిండియా కన్వీనర్‌గా వెంకట్

ప్రజాశక్తి-గన్నవరం

శ్రీకృష్ణదేవరాయల సంఘం ఆలిండియా కన్వీనర్‌గా గన్నవరంకు చెందిన హెల్పింగ్ హ్యాండ్స్ సొసైటీ చైర్మన్ సంకాబత్తుల వెంకట్ నియమితులయ్యారు. ఈ మేరకు సోమవారం ఆలిండియా చైర్మన్ అమ్మ శ్రీనివాస్ నాయుడు చేతులమీదుగా నియామక పత్రాన్ని తీసుకున్నారు. ఈ సందర్భంగా వెంకట్ మాట్లాడుతూ హెల్పింగ్ హ్యాండ్స్ సొసైటీ ఆధ్వర్యంలో పేదలకు, వికలాంగులకు, వృద్ధులకు, వితంతువులకు, విద్యార్థుల అభ్యున్నతికి కృషి చేస్తున్నామని తెలిపారు. ముఖ్యంగా వికలాంగుల అభివృద్ధికి, సంక్షేమానికి, ఉన్నతికి పాటుపడుతున్నామని చెప్పారు. ఈ సందర్భంగా పలువురు ప్రజాప్రతినిధులు వెంకట్ శుభాకాంక్షలు తెలిపారు.

నేటితో స్పాట్ అడ్మిషన్‌కు గడువు పూర్తి

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు: స్థానిక ఎఎఎన్ఎం అండ్ వివిఆర్ఎస్ఆర్ పాలిటెక్నిక్ కళాశాలలో స్పాట్ అడ్మిషన్‌కు గడువు ఈనెల 30తో ముగుస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ ఎన్ రాజశేఖర్ తెలిపారు. తమ కళాశాలలో సివిల్, మెకానిక్, ఇఇఇ కోర్సులో ఖాళీలు ఉన్నట్లు తెలిపారు. సీట్లు పొందాలనుకునే విద్యార్థులు పాలిసెట్ హాల్ టికెట్, ర్యాంక్ కార్డ్, ఎస్ఎస్‌సి మార్క్‌లిస్ట్, టిసి ఒరిజినల్, క్యాస్ట్ సర్టిఫికెట్, నాలుగో తరగతి నుండి పదవ తరగతి వరకు స్టడీ సర్టిఫికెట్ ఒరిజినల్, ఈడబ్ల్యూఎస్ (ఒసి) జిరాక్స్ కాపీలు, స్టూడెంట్, ఫాదర్ మదర్ ఆధార్ కార్డులతో హాజరుకావాలని కోరారు.

తహశీల్దార్ రాంబాబుకు ఘన సన్మానం

ప్రజాశక్తి-పెడన: గడిచిన సార్వత్రిక ఎన్నికల్లో తన అనుభవ స్ఫూర్తితో సమర్థవంతంగా పనిచేసే రెవెన్యూ అధికారులకు ఆదర్శంగా నిలిచిన మండల తాసిల్దార్ రాంబాబును సోమవారం రెవెన్యూ సిబ్బంది ఘనంగా సత్కరించారు. గత సార్వత్రిక ఎన్నికల్లో రెండుసార్లు ఇదే మండలంలోని పలు గ్రామాల్లో బ్యాలెట్ బాక్సులు చెరువుల్లో పడవేయడం అలాగే ఎన్నికల విధులకు ఆటంకం కలిగించే కలిగించిన సందర్భాలు కూడా ఉన్నాయి. అయితే రాంబాబు గతంలో జరిగిన వాటిని పునరావతం కాకుండా కట్టుదల చేసి ఎక్కడా కూడా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ఎన్నికలు సజావుగా సాగించారు. ప్రభుత్వ నిర్వహించిన బదిలీల్లో భాగంగా తాసిల్దార్ భీమవరం కలెక్టరేట్ కార్యాలయానికి బదిలీ అయ్యారు. క్రమశిక్షణకు కర్తవ్యం నిర్వహణకు ఆదర్శంగా నిలిచిన రాంబాబు ఉద్యోగ నిర్వహణలో ఆయన

పనితీరు ఆదర్శమని విఆర్వోలు సంఘ అధ్యక్షుడు పరసా గోవిందరాజులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రెవిన్యూ ఇన్స్పెక్టర్ ఎం మణి కుమార్, ఎస్సై సూర్య శ్రీనివాసరావు, సిబ్బంది సన్మానించారు. ఇదిలా ఉండగా డిప్యూటీ తాసిల్దారుగా ఉన్న కాగిత పూర్ణచంద్రరావు తాసిల్దారుగా ఇన్చార్జి బాధ్యతలు చేపట్టారు.

నిరుపేదలకు ఉచిత వైద్యం : కృపాలిన్

ప్రజాశక్తి-గన్నవరం: నిరుపేదలకు ఉచితంగా వైద్య సేవలు అందిస్తామని ప్రముఖ ఇఎన్‌టి వైద్య నిపుణులు ప్రొఫెసర్ డాక్టర్. బి.కృపాలిన్ అన్నారు. గన్నవరంలోని కంభంపాటి కాంప్లెక్స్‌లో అమృత హెల్త్ కేర్ హాస్పిటల్ వారిచే నూతనంగా ఏర్పాటు చేసిన ఇఎన్‌టి, జనరల్, కేన్సర్ స్పెషాలిటీ ఆసుపత్రిని జీవీఎం ఛానల్ అధినేత చల్లపల్లి శ్రీనివాసరావు, జయశ్రీ దంపతులు సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ కృపాలిన్ మాట్లాడుతూ విజయవాడ పోరంకిలో 50 పడకల ఆసుపత్రి ఉందని, గత ఐదేళ్లుగా దానిలో ప్రముఖ వైద్యులు, స్పెషలిస్టుల సహకారంతో రోగులకు విశిష్టమైన సేవలు అందిస్తున్నట్లు తెలిపారు. ఈ.ఎన్.టికి సంబంధించిన అన్ని వైద్య సేవలతో పాటు సర్జరీలు కూడా చేస్తామన్నారు. నిరుపేదలకు ఉచితంగా వైద్య సేవలు అందిస్తామన్నారు. ప్రభుత్వం గుర్తింపు పొందిన ఈ హాస్పిటల్ ద్వారా ఆరోగ్యశ్రీ సేవలు కూడా అందిస్తామని చెప్పారు. గన్నవరంలో నూతన బ్రాంచ్ ని ఏర్పాటు చేయడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. జనరల్ కేసులకు ఓపి 20 రూపాయలు మాత్రమే అన్నారు. స్పెషలిస్ట్ కేసులకు ఓపి రూ.100 అని చెప్పారు. సామాన్యులకు ఖరీదైన వైద్యం అందుబాటులోకి తేవాలనే ఉద్దేశంతో పని చేస్తున్నామన్నారు. హెర్నియా, వరిబీజం, ఫైల్స్ వ్యాధులకు చికిత్సలతో పాటు సర్జరీలు చేస్తామన్నారు. జీవీఎం ఛానల్ అధినేత చల్లపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ.. ప్రస్తుతం వైద్యం ఖరీదైన వస్తువుగా మారిపోయిందని, డాక్టర్లు సేవాభావంతో ముందుకు వస్తేనే పేదలకు వైద్యం అందుతుందని చెప్పారు. నిరుపేదలకు ఉచితంగా వైద్య సేవలు అందించడానికి హాస్పటల్ యాజమాన్యం ముందుకు రావడం అభినందనీయమని అన్నారు. గన్నవరం పట్టణంలోని ప్రజలతోపాటు మండలంలోని గ్రామీణ ప్రాంతాలకు చెందిన ప్రజలు ఈ ఆసుపత్రిలోని వైద్యుల సేవలను ఉపయోగించుకోవాలని కోరారు. చల్లపల్లి శ్రీనివాసరావు దంపతులను ఆసుపత్రి యాజమాన్యం సన్మానించారు.

అర్జీలకు సకాలంలో పరిష్కారం : డిఆర్ఓ

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా): ప్రజల నుండి అందే అర్జీలను సకాలంలో పరిష్కరించాలని జిల్లా రెవెన్యూ అధికారి కే చంద్రశేఖర రావు అధికారులకు సూచించారు. సోమవారం డిఆర్ఓ నగరంలోని కలెక్టరేట్ సమావేశ హాలులో మీకోసం కార్యక్రమం నిర్వహించి వివిధ ప్రాంతాల ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా డిఆర్ఓ మాట్లాడుతూ ప్రజల నుండి వచ్చే అర్జీలను గడువు దాటకుండా నిర్మిత సమయంలో పరిష్కరించాలన్నారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, కళాశాలలు, కార్యాలయాల్లో మొక్కలు విరివిగా నాటే కార్యక్రమం చేపట్టాలని సూచించారు.చాలా బ్యాంకుల్లో వివిధ ప్రభుత్వ శాఖలకు సంబంధించి ఖాతాల్లో సరిగా కార్యకలాపాలు జరపక భారతీయ రిజర్వ్ బ్యాంక్ వారిచే లాక్ చేయబడిందని రెండు రోజుల్లో సంబంధిత శాఖల అధికారులు వాటిని పునరుద్ధరించి తాజా స్థితికి తీసుకొని రావాలని సూచించారు.అలాగే ఉద్యోగుల గ్రీవెన్స్ రెండో దశలో 33 దరఖాస్తులు రాగా అందులో 21 దరఖాస్తులు పరిష్కరించారని మిగిలిన 12 అర్జీలు కూడా సత్వరమే పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

ఎస్‌పికి 35 వినతులు

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా): ప్రజల సమస్యలను చిత్తశుద్ధితో పరిష్కారం చేయాలనే దకృథంతో మీకోసం కార్యక్రమం నిర్వహిస్తున్నామని జిల్లా ఎస్పీ ఆర్.గంగాధరరావు అన్నారు. సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహించిన మీ కోసం కార్యక్రమం నిర్వహించి ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ప్రజలు ఎదుర్కొనే సమస్యను చట్ట పరంగా పరిష్కరించి, న్యాయం అందించడానికి కష్ణాజిల్లా పోలీస్ యంత్రాంగం ఎల్లవేళలా సిద్ధంగా ఉంటుందన్నారు.ప్రతి సమస్యను ఒక ప్రత్యేక కోణంలో నిశితంగా పరిశీలించి సమస్య పరిష్కారానికి నిర్ణీత సమయంలో చట్టపరమైన చర్యలు తీసుకొని వారికి పోలీస్ శాఖపై నమ్మకాన్ని పెంపొందిస్తామన్నారు. సమస్య తీవ్రత ఆధారంగా సాధ్యమైనంత త్వరగా పరిష్కారం చూపాలని సంబంధిత పోలీసు అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.మొత్తం 35 వినతులు అందాయని ఎస్పీ కార్యాలయ అధికారులు తెలిపారు.

నిధులు కేటాయించాలని సర్పంచ్ వినతి

ప్రజాశక్తి-కోడూరు: లింగారెడ్డిపాలెం గ్రామపంచాయతీ అభివృద్ధికి నిధులు కేటాయించి సహకరించాలని ఆ గ్రామ సర్పంచ్ యర్రంశెట్టి శ్రీ దుర్గా కష్ణా జిల్లా కలెక్టర్ డీకే బాలాజీకి వినతి పత్రాన్ని అందజేశారు. సోమవారం మీకోసం కార్యక్రమంలో భాగంగా అవనిగడ్డ వచ్చిన కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలుసుకున్నట్లు సర్పంచ్ తెలిపారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామపంచాయతీ పరిధిలోని జరుగువానిపాలెం, నక్కవానిదారి, చిన్న గుడిమోటు, పెద్ద గుడుమోటు గ్రామాలు ఉన్నాయని, ఆ గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పన కోసం నిధులు కేటాయించాలని కోరారు. మేము ఇచ్చిన వినతి పత్రంపై జిల్లా కలెక్టర్ సానుకూలంగా స్పందించారని, మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి పథకం ద్వారా నిధులు కేటాయించేందుకు చర్యలు తీసుకుంటానని తెలిపారని చెప్పారు. ఆమె వెంట యర్రంశెట్టి దామోదర్‌రావు తదితరులు ఉన్నారు.

ఆదినారాయణకు పరామర్శ

ప్రజాశక్తి-కోడూరు: కృష్ణాజిల్లా టిడిపి ఎస్సీ సెల్ అధ్యక్షులు మాచవరపు ఆదినారాయణను టిడిపి జిల్లా అధ్యక్షులు, మాజీ పార్లమెంటు సభ్యులు కొనకళ్ల నారాయణరావు పరామర్శించారు. రెండు రోజుల కిందట ఆదినారాయణ తండ్రి సుబ్బారావు మృతిచెందగా సోమవారం పిట్టలంకలోని ఆదినారాయణ నివాసంలో సుబ్బారావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో టిడిపి మహిళా అధ్యక్షురాలు తలశిల స్వర్ణలత, జనసేన పార్టీ అధ్యక్షులు మరే గంగయ్య, మాజీ ఎంపిటిసి గుత్తి ప్రసాద్, సంఘ వెంకట కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం : పర్యావరణ పరిరక్షణకు మొక్కలు నాటడం సామాజిక బాధ్యతని అప్మెల్ ఎండి వై.రాజశేఖర్ రెడ్డి అన్నారు. సింగరేణి సమస్త సిఎండి ఎన్.బలరాం జన్మదినం సందర్భంగా అనుబంధ సంస్థ అప్మెల్ (కొండపల్లి) ఆవరణలో సోమవారం మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పర్యావరణ సమతుల్యతకు మొక్కల పెంపకం ఒకటే మార్గం అన్నారు. ఉద్యోగులు కార్మిక యూనియన్లు పాల్గొన్నారు.

అక్షరం నేర్పే తొలిబడి అంగన్వాడీ

ప్రజాశక్తి - కంచికచర్ల : చిన్నారులకు అక్షరాలు నేర్పే తొలిబడి అంగన్వాడీ కేంద్రం అని నందిగామ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య అన్నారు. కంచికచర్ల మండల పరిపరిషత్ కేంద్రం కార్యాలయ ఆవరణలో గల అంగన్వాడీ కేంద్రాన్ని సోమవారం ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య సందర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సౌమ్య మాట్లాడుతూ ప్రభుత్వం అంగన్వాడీ కేంద్రాల ద్వారా పిల్లలకు నాణ్యమైన విద్యతోపాటు బాలింతాలకు, గర్భిణులకు పౌష్టికాహారం, వైద్య సౌకర్యాలు అందజేస్తున్నట్టు తెలిపారు. తల్లిదండ్రులు తమ చిన్నారులను అంగన్వాడీ కేంద్రంలో చేర్పించాలని సూచించారు.

బాబు జగజ్జీవన్ రావ్ యూత్ ఆర్థిక సాయం

ప్రజాశక్తి - విసన్నపేట : విస్సన్నపేట స్థానిక దళితవాడలో ట్రాక్టర్ కార్మికుడు మేసుపాం సుధాకర్ (35) శుక్రవారం సాయంత్రం గుండెపోటుతో మృతిచెందారు. మృతునికి భార్య ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. కడు పేదరికంలో ఉన్న ఆ కుటుంబానికి ఆసరాగా విసన్నపేట దళితవాడకు చెందిన బాబు జగజ్జీవన్ రావు యూత్ అండగా నిలబడి రూ.15,500లు ఆర్థిక సహాయాన్ని అందించారు. దాతలు బాధిత కుటుంబాన్ని ఆదుకోవాలని యూత్ సభ్యులు కోరారు.

వంతెన నిర్మాణానికి నిధులు కేటాయించాలని వినతి

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం : డాక్టర్ ఎన్‌టిటిపిఎస్ ఇటీవల విడుదల చేసిన రూ.4 కోట్ల సిఎస్‌ఆర్ నిధులలో సుమారు రూ.కోటి యాభై శిథిలావస్థకు చేరుకున్న తుమ్మలపాలెం వి.టి.పి.స్ కెనాల్ వంతెన నిర్మాణానికి కేటాయించాలని కలెక్టర్ సృజనకు వినతిపత్రం అందజేశారు. తుమ్మలపాలెం ఎంపిటిసి సభ్యులు, జనసేన మండల అధ్యక్షులు పోలిశెట్టి తేజ వినతి పత్రం అందజేశారు. ఇంకా రావాల్సిన 26 కోట్ల నిధులను కూడా వీలైనంత త్వరగా మంజూరు చేయాలని కాలుష్య నివారణ చర్యలపై విటిపిఎస్ యాజమాన్యంతో చర్చలు జరపాలని పోలిశెట్టి తేజ కలెక్టర్‌ని కోరారు. తప్పకుండా సమస్యపై పూర్తిగా అధ్యయనం చేస్తామని ఈ సందర్భంగా కలెక్టర్ హామీ ఇచ్చినట్లు తేజ తెలిపారు.

కేంద్ర బడ్జెట్‌ను వ్యతిరేకిస్తూ నిరసన

ప్రజాశక్తి - నందిగామ : సంయుక్త కిసాన్ మోర్చా పిలుపుమేరకు నందిగామ గాంధీ సెంటర్‌లో ప్రజాసంఘాల ఆధ్వర్యంలో బడ్జెట్ ప్రతులను సోమవారం నందిగామ గాంధీ సెంటర్‌లో దహనం చేశారు. సందర్భంగా కౌలు రైతుల సంఘం జిల్లా కార్యదర్శి చనుమోలు సైదులు, జిల్లా కార్యదర్శి కె.గోపాల్ మాట్లాడుతూ 2024-25 ఆర్థిక సంవత్సరానికి బడ్జెట్‌ను కేంద్ర ఆర్థిక శాఖమంత్రి నిర్మల సీతారామన్ వ్యవ సాయ రంగానికి అవసర మైన ఎరువు లపైన, ఆహారం, ఇంధన సబ్సిడీల్లో భారీగా కోత విధిం చారు. 2022-23లో ఎరువుల సబ్సిడీకి 2,51,339 కేటాయించగా, 2023- 24 సంవత్సరానికి రూ1,88,894 కోట్లు తగ్గించి, 2024-25 కు 1,64,000 కోట్లకు దారుణంగా కుదించారన్నారు. 2022-23 బడ్జెట్లో పోల్చిచూస్తే 87,339 కోట్లు భారీకోత (35శాతం) పెట్టారు. ఆహార సబ్సిడీ కూడా దారుణంగా తగ్గించారు. ఉపాధి హామీ చట్టానికి కూడా అదేగతి పట్టించారన్నారు. 2022-23 సంవత్సరానికి రూ 101,000 కోట్లు కేటాయించగ ఇప్పుడు రూ.(20శాతం) తగ్గించి 80,000 కోట్లు మాత్రమే కేటాయించారు. ఇప్పటికైనా ఆలోచించి ఈ బడ్జెట్ జరిగే సెషన్ లో సవరించి 150 కోట్ల ప్రజానీకానికి అన్నం పెట్టే వ్యవసాయ రంగానికి, ఐదు లక్షల కోట్లు,ఆహార భద్రత 30 లక్షల కోట్లు, ఉపాధిహామీ పథకానికి రెండు లక్షల కోట్లు, కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు సయ్యద్ కాసిం, రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యులు ఎర్ర శ్రీనివాసరావు, సిఐటియు నాయకులు కర్రి వెంకటేశ్వరరావు, బిలాజరు ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు గోపి నాయక్ తదితరులు పాల్గొన్నారు.

బడ్జెట్ ప్రతులు దహనం చేస్తున్న నాయకులు

ఆ భూమిపై హక్కు దేవాదాయ శాఖదే

ప్రజాశక్తి - తిరువూరు :

పట్టణంలో మెయిన్ రోడ్డు కుసుమహారా బట్టల షాప్ ఎదురు వాటర్ ట్యాంక్ వెళ్లే రోడ్డు పక్కన అర్ఎస్ నెంబర్ 198-1 లోని 38 సెంట్లు దేవాలయ భూమిలో భారీగా నిర్మిస్తున్న షాపింగ్ కాంప్లెక్స్ పూర్తిగా అక్రమమేనని దేవాదాయ శాఖ గన్నవరం ఇన్‌స్పెక్టర్ సుధాకరరావు తెలిపారు. ఈ నెల 27న ప్రజాశక్తి జిల్లా ఎడిషన్‌లో రూ.10 కోట్లు విలువచేసే దేవాలయ భూమిలో నేతల అక్రమ నిర్మాణాలు అనే కథనం వెలువడిన విషయం తెలిసిందే. కన్యకా పరమేశ్వరీ సత్రంకు సంబంధించిన దేవాలయ భూమి అని, దానిపై హక్కులు దేవాదాయ శాఖకు తప్పా మరెవరికీ లేవని సోమ వారం ఎండో మెంట్ ఇన్‌స్పెక్టర్ ప్రజాశక్తికి తెలిపారు. కాంప్లెక్స్ నిర్మిస్తున్న ధారా శ్రీనివాసరావు కోర్టు ద్వారా 2014లో వంశ పారంపర్య ధర్మకర్తగా అనుమతి పొందారే తప్ప ఆ స్థలంలో ఏవిధమైన కట్టడాల నిర్మాణానికి అతనికి హక్కులేదని పేర్కొన్నారు. అయినప్పటికీ శ్రీనివాసరావు నిర్మాణ పనులు చేయిస్తున్నారని ప్రజాశక్తి ఎండోమెంట్ ఇన్‌స్పెక్టర్‌ను ప్రశ్నించగా దేవాదాయ శాఖకు తెలియకుండానే, అనుమతి పొందకుండానే నిర్మిస్తున్న షాపింగ్ కాంప్లెక్స్ అక్రమ కట్టడమేనని దానిలో నిర్మాణ పనులు నిలిపివేయాలని ఇప్పటికే శ్రీనివాసరావుకు నోటీసుకు ఇచ్చామని, అయినా అతను వైఖరి అలాగే ఉండటంతో చట్టపరమైన చర్యలు తీసుకుంటామని చెప్పారు. దేవాదాయ శాఖ రూల్స్‌కు విరుద్ధంగా పంశపారంపర్య ధర్మకర్త వ్యవహరించకూడదని చెప్పారు.

దేవాదాయ శాఖ ఆస్తుల పరిరక్షణ సర్వే బృందం విచారణ

కాకినాడకు చెందిన దేవదాయ, ధర్మాదాయ శాఖకు చెందిన దేవాదాయ ఆస్తుల పరిరక్షణ సర్వే బృందం సోమవారం అక్రమంగా షాపింగ్ కాంప్లెక్స్ నిర్మిస్తున్న స్థలంలో విచారణ చేపట్టింది. రికార్డు ప్రకారం ఆభూమి ఉండాల్సిన విస్తీర్ణం కంటే ఎక్కువ ఉందా తక్కువ ఉందా, ఏమైనా ఆక్రమణ గురైందా అనేదానిపై సర్వే చేయించినట్లు గన్నవరం ఎండోమెంట్ ఇన్‌స్పెక్టర్ వి. సుధాకర్ తెలిపారు.

రైతు బజారు ప్రారంభం

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : రైతుల కోసమే రైతు బజార్ అని, రైతుల పండించిన కూరగాయలను వారే స్వయంగా అమ్ముకునే విధంగా అదనంగా మరొక రైతు బజార్‌ను ఏర్పాటు చేసినట్లు ఎంఎల్ఎ శ్రీరాం రాజగోపాల్ తాతయ్య తెలిపారు. పట్టణంలోని చెరువు బజార్‌లో ఏర్పాటుచేసిన రెండో రైతుబజార్‌ను స్థానిక మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్రరావు, మాజీ మున్సిపల్ చైర్మన్ శ్రీరామ్ సుబ్బారావుతో కలిసి రాజగోపాల్ ప్రారంభించారు. ఈ సందర్భంగా తాతయ్య మాట్లాడుతూ గతంలో టిడిపి హయాంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన రైతు బజార్లు రైతులకు, ప్రజలకు ఎంతో ఉపయోగపడుతున్నాయని అన్నారు. పట్టణంలో ఉన్న పాత

రైతు బజార్‌లో రైతులకు కౌంటర్లు సరిపోకపోవడంతో రైతుల కోరిక మేరకు అదనంగా మరొక రైతు బజార్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ నూకల కుమార్ రాజా,పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మేక వెంకటేశ్వర్లు, మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ ఎలమంచిలి రాఘవ, పట్టణ తెలుగుదేశం పార్టీ సెక్రెటరీ మైనేని రాధాకష్ణ, వార్డు కౌన్సిలర్లు, నాయకులు పాల్గొన్నారు.

పట్టణంలో భారీ మాల్స్‌ను నియంత్రించాలని వినతి

ప్రజాశక్తి - జగ్గయ్యపేట: పట్టణంలోకి పెద్ద మాల్స్‌ను నియంత్రించి చిన్న వ్యాపారస్తులను ఆదుకోవాలని జగ్గయ్యపేట రెడీమేడ్స్, గార్మెంట్స్, క్లాత్ మర్చంట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో తహశీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అసలే జగ్గయ్యపేట వంటి పట్టణంలో వ్యాపారాలు లేక ఇబ్బందులు పడుతున్నామని, భారీ మాల్స్ రావటం వల్ల చిన్న వ్యాపారులు భారీగా నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ జగ్గయ్యపేట అధ్యక్షులు మద్దుల ఉమామహేశ్వరరావు, కార్యదర్శి యేశాల నరేంద్ర, కోశాధికారి వక్కలగడ్డ మహేష్, వ్యాపారస్తులు పాల్గొన్నారు.

విద్యార్థులతో కలిసి ఎంఎల్ఎ భోజనం

ప్రజాశక్తి - జగ్గయ్యపేట: స్టేట్ ప్రాజెక్టు డైరెక్టర్, విద్యాశాఖ అధికారుల ఆదేశాల మేరకు శిక్ష సప్తాహ కార్యక్రమంలో 7వ రోజు సోమవారం మధ్యాహ్నం సామాజిక భాగస్వామ్య దినోత్సవంలో భాగంగా పట్టణంలోని జీవీజే జడ్పీహెచ్ పాఠశాలలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా టిడిపి జాతీయ కోశాధికారి, శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ తాతయ్య, మాజీ మున్సిపల్ చైర్మన్ శ్రీరాం సుబ్బారావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు రుచికరమైన భోజనాలను వడ్డించి అనంతరం వారితో కలిసి భోజనం చేసి సంతృప్తి వ్యక్తం చేశారు. గండ్రాయిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, హరిజన వాడకు ఏర్పాటు చేశారు. మొత్తం గ్రామంలోని 550 మంది విద్యార్థులకు (సుమారు రూ.10వేలు) విరాళంగా అందించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు రమేష్ బాబు, సుబ్బారావు, రమాదేవి, జ్యోతి కుమారి, దేవదానం, పద్మావతమ్మ ముక్తేశ్వర రావు పాల్గొన్నారు.

ఉచిత కంటి వైద్య శిబిరం

ప్రజాశక్తి - వత్సవాయి : కాకరవాయి గ్రామంలో ఉచిత కంటి వైద్య శిబిరం ఈ నెల 3న మంగళవారం నిర్వహిస్తున్నట్లు కొమరగిరి ట్రస్ట్ చైర్మన్ కొమరగిరి భరద్వాజ్, పిన్నమనేని హాస్పిటల్ పిఆర్ఒ ఆరవల్లి రాఘవ తెలిపారు. చిన్నఅవుటపల్లి పిన్నమనేని సిద్ధార్థ్ కంటి ఆసుపత్రి, కొమరగిరి ట్రస్ట్ ఆధ్వర్యంలో కాకరవాయి గ్రామంలోని మండల పరిషత్ పాఠశాలలో ఉచిత నేత్ర వైద్య పరీక్షలు ఉదయం 10.30 నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు నిర్వహించనున్నట్లు తెలిపారు. నేత్ర వైద్య శిబిరంలో కంటి ఆపరేషన్లు ఉచితంగా చేయిస్తున్నట్లు తెలిపారు. కంటి వైద్య పరీక్షలకు వచ్చే వారు ఆధార్ కార్డుతో హాజరు కావాలని తెలిపారు.

బాధిత కుటుంబాలకు నష్టపరిహారమివ్వాలి

ప్రజాశక్తి - జగ్గయ్యపేట: పట్టణంలోని మండల తహశీల్దార్ కార్యాలయం ముందు సిపిఐ ఆధ్వర్యంలో నిరసన నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి దోనెపూడి శంకర్ మాట్లాడుతూ మండలంలోని బూదవాడ గ్రామంలో అల్ట్రా టెక్ సిమెంటు కంపెనీలో ప్రమాదం జరిగి 16 మంది క్షతగాత్రులయ్యారు. వారిలో ఇప్పటికే నలుగురు మరణించారు. ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ చొరవతో కంపెనీ నుండి 50 లక్షలు నష్టపరిహారం మృతుల కుంటుంబాలకు అందించినట్లు తెలిపారు. రాంకో కంపెనీలో మృతి చెందిన మూఢవతు నాగులు కుటుంబానికి కూడా రాంకో సిమెంట్ కంపెనీ యాజమాన్యం రూ.50 లక్షలు, ప్రభుత్వం నుండి రూ.50 లక్షలు నష్టపరిహారం ఇవ్వాలని కోరారు. అనంతరం మండల తహశీల్దార్‌కి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎఐవైఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు పరుచూరి రాజేంద్రబాబు, ఎఐవైఎఫ్ జిల్లా నాయకులు లంకా గోవింద రాజులు, కురిసే మధు, పాల్గొన్నారు.

పుస్తకాలు పంపిణీ

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం : ఇబ్రహీంపట్నం మండలం కేతనకొండ గ్రామము నందు గల సీయోను మినిస్ట్రీస్ పాస్టర్ మొగులూరి సురేష్ బాబు ఆధ్వర్యంలో కేతన కొండ గ్రామానికి చెందిన పేద విద్యార్థులకు సుమారు 150 మంది పిల్లలకు పుస్తకాలు, చదువుకు కావలసిన సామాగ్రిని అందించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అమెరికా దేశానికి చెందిన అలెక్సు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మోగులూరి సుశేశ్వరరావు, బ్యూల పాస్టర్స్ ప్రసాద్, విలియం ప్రకాష్, రాజేష్ , పులి సువర్ణ రాజు, జాషువ, సంఘ సభ్యులు పాల్గొన్నారు. మోగులూరి సురేష్ బాబు మాట్లాడుతూ విద్యార్థులు మంచి క్రమ శిక్షణతో శ్రద్ధలతో విద్యనభ్యసించాలని కోరారు.

టోల్ యాజమాన్యాలపై చర్యలు తీసుకోవాలి

ప్రజాశక్తి - నందిగామ :

అక్రమ టోల్ వసూలు చేస్తున్న టోల్గేట్ యాజమాన్యాలపై చర్యలు తీసుకోవాలనీ అఖిల భారత యువజన సమాఖ్య ఎఐవైఎఫ్ నియోజకవర్గ కార్యదర్శి మన్నె హనుమంతురావు కోరారు. టోల్‌గేట్‌ల అక్రమాలపై చర్యలు కోరుతూ సోమవారం నందిగామ ఆర్‌డిఒ రవీంద్రబాబుకు నేతలు వినతిపత్రం అందజేశారు. కేంద్ర ప్రభుత్వ గైడ్లైన్స్ ప్రకారం 60 కిలోమీటర్ల వ్యవధిలో నివాసం ఉంటున్న ప్రజలకు టోల్ వసూలు చేయకూడదని నిబంధన ఉన్నప్పటికీ నందిగామ మండలం కీసర, చిల్లకల్లు మండలం గట్టు భీమవరం వద్ద ఉన్న టోల్ ప్లాజాలు అక్రమంగా టోల్ వసూలు చేస్తున్నాయని అన్నారు. అఖిల భారత యువజన సమాఖ్య నాయకులు రవి, రామ్ లాల్ బుజ్జి అమర్ నాగరాజు వాహన యజమానులు పాల్గొన్నారు.

ఆర్థిక సాయం

ప్రజాశక్తి - వన్‌టౌన్ : టిడిపి సీనియర్ నాయకులు పక్కుర్తి సింహాచలం మృతిచెందడంతో ఆయన కుటుంబానికి ఎంఎల్ఎ సుజనాచౌదరి రూ.10వేలు ఆర్థిక సాయం అందజేశారు. కార్పొరేటర్ చంటి రూ.10 వేలు ఆర్థిక సాయం చేశారు.

అభ్యర్థులకు మెటీరియల్ పంపిణీ

ప్రజాశక్తి - తిరువూరు : వివిధ రకాల పోటీ పరీక్షలకు సిద్ధం అవుతున్న ఉద్యోగ అభ్యర్థులకు మండలంలోని గానుగపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మెటీరియల్‌ను ప్రధానోపాధ్యాయురాలు జి.ఆదిలక్ష్మీ సోమవారం పంపిణీ చేశారు. గ్రామాన్ని దత్తత తీసుకున్న పాఠశాల ఆంగ్ల ఉపాధ్యాయుడు ఎం.రాంప్రదీప్ చొరవతో తిరువూరుకు చెందిన దాత కె.దుర్గా ప్రసాద్ ఐదు వేల రూపాయిల విలువ చేసే జి.కె, ఇంగ్లీష్ పుస్తకాలను అందజేశారు. దాతకు అభ్యర్థులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నూతన కార్యవర్గం

ప్రజాశక్తి - తిరువూరు : తిరువూరు, ఎ.కొండూరు, గంపలగూడెం మండలాల టీచర్స్ ఆపరేటింగ్ సహకార సొసైటీ అధ్యక్షులుగా ఎన్.సంజీవ రెడ్డి, ఉపాధ్యక్షులుగా వి.శేషగిరిరావు, కార్యదర్శిగా ఎం.నాగేశ్వరరావు ఎన్నికయ్యారు. తిరువూరులోని సొసైటీ కార్యాలయంలో నూతనంగా గెలుపొందిన 9 మంది డైరెక్టర్లు సోమవారం కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు.

కట్టలేరు వంతెనపై రాకపోకలు ప్రారంభం

ప్రజాశక్తి - గంపలగూడెం: స్థానిక కట్టలేరు వంతెన ప్రాంతాన్ని తిరువూరు శాసనసభ్యుడు కె.శ్రీనివాస్ సోమవారం పరిశీలించారు. గడిచిన పది రోజుల్లో పడిన వర్షాలకు తాత్కాలిక రహదారి ధ్వంసం కావడంతో రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. ఈ నేపథ్యంలో తిరిగి పునరుద్ధరించాలని అధికారులను ఆదేశించగా రెండు రోజులుగా కొందరు నిర్మాణ పనులు కొనసాగుతున్నాయి.

విరాళం

ప్రజాశక్తి - వన్‌టౌన్ : శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం, ఇంద్రకీలాద్రి దుర్గమ్మ అలయ బంగారు తాపడం పనులు రూ. 5 లక్షలు విరాళం గుంటూరుకు చెందిన ఎన్.సాయి వీణ, కుటుంబసభ్యులు ఆలయ ఈఈ కెవిఎస్ కోటేశ్వరరావును కలిసి అందజేశారు. ఆలయ అధికారులు వీరికి కనక దుర్గమ్మ దర్శనం కల్పించి, వేదపండితులచే వేదాశీర్వచనం కల్పించి, ప్రసాదం, శేషవస్త్రం, చిత్రపటం అందజేశారు.

మున్సిపల్ చైర్మన్ పర్యటన

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : పట్టణంలోని మిట్టేగూడెం పరిసర ప్రాంతాల్లో కొన్ని చోట్ల వర్ష ప్రభావం వల్ల బురద పేరుకుపోయి డ్రెయినేజీలు అస్తవ్యస్తంగా ఉన్నాయని అక్కడి ప్రజల ఫిర్యాదు మేరకు మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర పర్యటించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కార్మికుల సహాయంతో శుభ్రం చేయించారు. ఈ సమస్యను స్థానిక ఎంఎల్ఎ దృష్టికి తీసుకెళ్లి సీసీ రోడ్డు నిర్మిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నూకల కుమార్ రాజా, కౌన్సిలర్ గొట్టే నాగరాజు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు పరామర్శ

జగ్గయ్యపేట: ఇటీవల మృతిచెందిన వారి కుటుంబాలను ప్రభుత్వ మాజీ విప్ సామినేని ఉదయభాను సోమవారం పరామర్శించారు. బూదవాడ గ్రామ వైసిపి నాయకులు బూడిద నరసింహారావు తల్లి పిచ్చమ్మ దశదిన కార్యక్రమం సందర్భంగా ఆ కుటుంబాన్ని పరామర్శించారు. గ్రామ మాజీ సర్పంచ్ పరిటాల వెంకటేశ్వర్లు కుమారుడు అర్జున్‌రావు ఇటీవల మృతి చెందగా ఆ కుటుంబాన్ని పరామర్శించారు.

రైల్వే కాంట్రాక్టు కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలి : సిఐటియు

ప్రజాశక్తి-మచిలీపట్నం రూరల్

రైల్వే శాఖల్లో కాంట్రాక్టు కార్మికులుగా వివిధ డిపార్ట్మెంట్లలో, వివిధ కాంట్రాక్టర్ లు, ఏజెన్సీల క్రింద పనిచేస్తున్న కార్మికులందరికీ చట్ట ప్రకారం కనీస వేతనాలు, ఉద్యోగ భద్రత, సెలవులు, బోనస్ ఏర్పాటు చేయాలని సిఐటియు మచిలీపట్నం మండల కార్యదర్శి సిహెచ్.జయరావు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం సిఐటియు మచిలీపట్నం కమిటీ ఆధ్వర్యంలో రైల్వే కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని, వారికి ఉద్యోగ భద్రత కనీస వేతనాలు ఈఎస్ఐ,పీఎఫ్ కల్పించాలని కోరుతూ మచిలీపట్నం రైల్వే స్టేషన్ మాస్టర్ కు వినతి పత్రం అందించడం జరిగింది. ఈ సందర్భంగా సిహెచ్ జయరావు మాట్లాడుతూ రైల్వే కాంట్రాక్ట్ కార్మికులుగా వివిధ రైల్వే స్టేషన్ లో పారిశుధ్యం, భోగిలక్లినింగ్స్, కోచింగ్ మెయింటినెన్స్, రన్నింగ్ రూములలో పనిచేస్తున్న విధులన్నీ శాశ్వతస్వభావం కలిగినవేనని ఏళ్ళ తరబడి భర్తీ చేయ కుండా ఖాళీగా పడి ఉన్న పర్మినెంట్లు ఏజెన్సీలో కాంట్రాక్టు కార్మికులుగా



వినతిపత్రం అందజేస్తున్న సిఐటియు నేతలు

పనిచేస్తున్న వీరిని రెగ్యులరైజ్ (క్రమబద్ధీకరణ) చేయాలని ఆయన అన్నారు.కాంట్రాక్ట్ కార్మికులు ఎన్నో కష్టాలను భరిస్తూ,తగు సమయానికి రైళ్లు సర్వీసులు గూడ్స్ రవాణాను నడపడానికి ద్రోహదపడేటట్లు రైలు ప్రయాణికులకు సురక్షితంగా తమ గమ్యస్థానాలకు చెరవేయడానికి వీరి సేవలు కూడా చాలా ప్రాధాన్యత కలిగినవిగా ఉపయోగించబడుతున్నాయని అన్నారు. ఏళ్ల తరబడి కనీస వేతనాలు గాని పిఎఫ్,ఇఎస్ఐ, ఉద్యోగ భద్రత, సెలవులు బోనస్ తదితర చట్టబద్ధమైన హక్కులన్నీ వీరికి అమలు కాని పరిస్థితి అని అన్నారు.అటు కాంట్రాక్ట్స్ యొక్క దోపిడీ మోసాలకు,ఇటు రైల్వే యాజమాన్యం యొక్క నిర్లక్ష్యానికి గురవుతూ ఎటువంటి ఉద్యోగ భద్రత లేక కడుభారాలతో జీవితాలను గడుపుతున్నా వీరికి ప్రభుత్వం ఆదుకోవాలని ఆవేదన వ్యక్తం చేశారు.రైల్వే గుడ్ షెడ్ ముఠా వర్కర్స్ యూనియన్ నాయకులు ఎం దాసు మాట్లాడుతూ ముఠా కార్మికుల ఎగుమతులు దిగుమతులు వలన రైల్వేకు వేల కోట్ల రూపాయల ఆదాయం సమకూరుస్తున్న గుడ్ షెడ్ ముఠా కార్మికులకు అన్యాయం జరుగుతుందని, ముఠా కార్మికులకు కేంద్ర ప్రభుత్వం సంక్షేమ కార్యక్రమాలతో కూడిన పేరు బోర్డుని ఏర్పాటు చేయాలని, పని భద్రత, కార్మికులు పనిచేస్తున్న చోట షెడ్లను ఏర్పాటు చేయాలని, మంచినీటి సౌకర్యం కల్పించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు జి దుర్గారావు, వివిధ రైల్వే కాంట్రాక్ట్ కార్మికులు, రైల్వే గూడ్స్ షెడ్ ముఠా కార్మికులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

ఎంఎల్ఎ ప్రసాద్‌కు సత్కారం

ప్రజాశక్తి-కంకిపాడు: తాడిగడప మున్సిపాలిటీ జనసేన పార్టీ కార్యాలయంలో తాడిగడప జనసేన పార్టీ అధ్యక్షులు తాతపూడి గణేష్ ఆధ్వర్యంలో పెనమలూరు ఎంఎల్ఎ బోడే ప్రసాద్‌ను సోమవారం సత్కరించారు. ఈ కార్యక్రమంలో ముప్పా రాజా తదితరులు పాల్గొన్నారు.

బాధితులకు వంటసామాగ్రి పంపిణీ

ప్రజాశక్తి-పమిడిముక్కల: రెడ్ క్రాస్ సంస్థ ద్వారా అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపడుతున్నారని పమిడిముక్కల ఎస్సై శ్రీనివాస్ అన్నారు. వీరంకిలాకు ప్రభుత్వ వైద్యశాల పక్కన దగ్ధమైన రెండు గృహాల వారికి రెడ్ క్రాస్ సంస్థ ద్వారా బట్టలు, వంట సామాగ్రి సోమవారం ఎస్ఐ అందజేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ పాల్గొన్నారు.

విద్యార్థులకు భోజనం

ప్రజాశక్తి-తోట్లవల్లూరు: బొడ్డపాడు ఎంపీపీ ఎస్ పాఠశాలలలో శిక్షా సప్తాహ్ వారోత్సవాల్లో భాగంగా సోమవారం శుభదిన్ భోజన్ కార్యక్రమం నిర్వహించి విద్యార్థులకు విందు భోజనం ఏర్పాటు చేశారు. తోట్లవల్లూరులో ఉపాధ్యాయులు ఐ. విజయలక్ష్మి, జి. శివకుమారి విద్యార్థులకు మెనూతో పాటు పూర్ణాలు, బ్రెడ్ హల్వా, జామ కాయలు అందజేశారు. ప్రధానోపాధ్యాయురాలు ఎం.విజయశ్రీ, బి. సునీత ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో బొడ్డపాడు గ్రామ సర్పంచ్ మూడే శివశంకరరావు, ఉప సర్పంచ్ శివశంకర్, పాల్గొన్నారు. ఈ సందర్భంగా అన్నదాత అగ్నిహోత్రం శ్రీనివాస మూర్తిని సన్మానించారు.

సాఫ్ట్‌బాల్ పోటీలకు విద్యార్థులు ఎంపిక

ప్రజాశక్తి-చల్లపల్లి: రాష్ట్రస్థాయి సాఫ్ట్‌బాల్ విభాగంలో విజయ క్రాంతిజూనియర్ కాలేజ్ విద్యార్థులు ఎంపికయి నట్లు ప్రిన్సిపాల్ దుట్టా శివరామ ప్రసాద్ తెలిపారు. సోమవారం కళాశాలలో జరిగిన అభినందన కార్యక్రమంలో అయన మాట్లాడుతూ ఘంటసాల మండలం గోగినేనిపాలెం జడ్పీ హైస్కూల్లో జరిగిన సాఫ్ట్ బాల్ జట్ల ఎంపికలో తమ కళాశాలకు చెందిన విద్యార్థులు పెనుమత్స చందు,దిరిశం రాకేష్‌లు రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక కావటం గర్వ కారణం అన్నారు. రాష్ట్ర స్థాయి పోటీలలో ప్రతభ కనపరచి విజయం సాధింస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో

కళాశాల పిఈటి కొడాలి ప్రేమ్ బాబు అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

రావి సురేష్‌బాబును స్ఫూర్తిగా తీసుకుని సేవలందించాలి

లయన్స్ క్లబ్ రూరల్ డిస్ట్రిక్ట్ గవర్నర్ గద్దె శేషగిరిరావు

ప్రజాశక్తి-కంకిపాడు: లయన్స్ క్లబ్ ఆఫ్ విజయవాడ ఆధ్వర్యాన లయన్ ఇంజినీర్ రావి సురేష్ బాబును సత్కరించారు. వివిధ రంగాల్లో అందించిన సేవలకుగాను కృష్ణాజిల్లా పెనమలూరు మండలం కానూరులోని పివిఆర్ ఐకాన్ హాలు జరిగిన కార్యక్రమంలో సురేష్‌బాబు సత్కారం అందుకున్నారు. లయన్స్ క్లబ్ ఆఫ్ రూరల్ డిస్ట్రిక్ట్ గవర్నర్ గద్దె శేషగిరి రావు మాట్లాడుతూ లయన్ రావి సురేష్ బాబును స్ఫూర్తిగా తీసుకుని సభ్యులంతా ప్రజా సేవ చేయాలని ఆకాంక్షించారు. సత్కారగ్రహీత సురేష్ బాబు మాట్లాడుతూ 26 ఏళ్ల ప్రజాసేవ తనకు ఎంతో సంతప్తినిచ్చిందన్నారు. 123 ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించి సుమారు 100కుపైగా గ్రామాల్లో 12వేల మందికిపైగా ప్రజలకు వైద్య సేవలు అందించినట్లు చెప్పారు. 2 వేలకుపైగా మొక్కలు నాటానని, 3వేలకుపైగా పుస్తకాలు పంపిణీ చేశానని తెలిపారు. వెయ్యి మందికిపైగా నైపుణ్య శిక్షణ ఇచ్చానని పేర్కొన్నారు. ఎంతో మంది విద్యార్థులకు, వద్ధులకు ఆర్థిక సహాయం అందించినట్లు తెలిపారు. ఉచిత కంటి వైద్య శిబిరాలు నిర్వహించి అవసరమైన వారికి ఉచిత కంటి ఆపరేషన్లు చేయించానని, కళ్ళజోళ్లు ఉచితంగా పంపిణీ చేశానని తెలిపారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు సూర్యదేవర శ్రీ వేణు, మాజీ గవర్నర్ ఏ.ఆర్.కే చౌదరి, లింగం శివశంకర్ పాల్గొన్నారు.

రావి సురేష్‌బాబును సత్కరిస్తున్న లయన్స్ క్లబ్ రూరల్ డిస్ట్రిక్ట్ గవర్నర్ గద్దె శేషగిరిరావు, అధ్యక్షులు శ్రీవేణు, ఎఆర్‌కె.చౌదరి, లింగం శివశంకర్ తదితరులు

చేనేత సహకార సంఘాలకు రూ.11.17 కోట్లు

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా)

జిల్లాలోని చేనేత సహకార సంఘాలకు 2024-25 సంవత్సరానికి సంబంధించి రూ.11.17 కోట్ల రుణ మంజూరుకు కమిటీ సభ్యులు ప్రతిపాదించారు. సోమవారం జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అధ్యక్షతన జరిగిన జిల్లా స్థాయి కమిటీ సమావేశంలో జిల్లాలోని 25 చేనేత సహకార సంఘాలకు కేడీసీసీ బ్యాంకు ద్వారా రుణ మంజూరు కమిటీ సభ్యులు ప్రతిపాదించారు. గూడూరు మండలంలోని పోలవరం, కప్పలదొడ్డి, రాయవరం, మల్లవోలు, ఐదుగుళ్లపల్లి, పెడన టౌన్, చల్లపల్లి, గన్నవరం మండలంలోని ముస్తాబాద్ ప్రాంతాలకు చెందిన 25 చేనేత సహకార సంఘాలకు వర్కింగ్ క్యాపిటల్ కింద రుణ మంజూరుకు ప్రతిపాదిస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో చేనేత జౌళి శాఖ ప్రాంతీయ ఉపసంచాలకులు, రాజమహేంద్రవరం డి ధనుంజయ రావు, ఏడి రఘునందన్, డిస్ట్రిక్ట్ కోపరేటివ్ ఆడిట్ ఆఫీసర్ భాస్కరరావు, మార్కెటింగ్ ఆఫీసర్ ఆప్కో విజయవాడ బిఎస్ ప్రసాద్, వీవర్స్ సర్వీస్ సెంటర్ సూపరింటెండెంట్ ఢిల్లీ బాబు తదితరులు పాల్గొన్నారు.

టైక్వాండోలో సత్తా చాటిన శ్రావణి

ప్రజాశక్తి-మచిలీపట్నం రూరల్: ఈ నెల 28వ తేదీన విజయవాడ లయోలా కాలేజ్ ఇండోర్ స్టేడియంలో జరిగిన అండర్ 14 (38 కిలోల లోపు) బాలికల విభాగంలో జిల్లా స్థాయి టైక్వాండో పోటీలలో మచిలీపట్నం జనశక్తి నగర్ కు చెందిన విశ్వనాథపల్లి శ్రావణి బంగారు పతకం సాధించి సత్తా చాటారని రాష్ట్రస్థాయి చీఫ్ కోచ్ ఈశ్వర్ ఆశీస్సులతో

మచిలీపట్నంలో స్థాపించబడిన శ్రీ వెంకటేశ్వర టైక్వాండో అకాడమీ కోచ్ అరవింద్ సోమవారం ఒక ప్రకటనలో తెలియజేశారు.స్థానిక లేడీ యాంప్తిల్ బాలికల ఉన్నత పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న విశ్వనాథపల్లి శ్రావణి ఆగస్టు రెండో తేదీ నుంచి జరగనున్న రాష్ట్రస్థాయి టైక్వాండో పోటీల్లో పాల్గొననున్నారు. మచిలీపట్నంకు చెందిన ఈ బాలిక టైక్వాండలో విశేష ప్రతిభ చూపడంతో బాలిక తండ్రి విశ్వనాథపల్లి శరత్, లేడీ యాంప్తిల్ బాలికల ఉన్నత పాఠశాల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు, సహచర విద్యార్థినులు స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.

తహశీల్దార్ రామాంజనేయులుకు సత్కారం

ప్రజాశక్తి-గుడివాడ: ఎన్నికల విధుల నిమిత్తం గుడివాడ తహశీల్దారుగా బాధ్యతలు నిర్వహించిన ఏవి రామాంజనేయులు సోమవారం తిరిగి పశ్చిమగోదావరి జిల్లా బదిలీ కావడంతో రెవెన్యూ ఉద్యోగులు సత్కరించారు. ఈ సందర్భంగా తహశీల్ధార్ ఆంజనేయులు మాట్లాడుతూ ఎన్నికల విధులు నిర్వహణలో

సహకరించిన యంత్రాంగానికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో విఆర్ఓ సంఘ అధ్యక్షుడు గూడపాటి లక్ష్మణరావు, తదితరులు పాల్గొన్నారు.

ఆక్రమణలపై విచారించాలని వినతి

ప్రజాశక్తి-మోపిదేవి: మోపిదేవి గ్రామపంచాయతీ జగనన్న లేఅవుట్లో జరిగిన ఆక్రమణలు, అక్రమాలపై సమగ్రంగా విచారణ నిర్వహించి బాధ్యులపై తగు చర్యలు తీసుకోవాలంటూ జిల్లా కలెక్టర్ డీకే బాలాజీకి బాలదుర్గారామప్రసాద్, మాల మహానాడు జిల్లా అధ్యక్షులు దోవా గోవర్ధన్ అర్జీ అందజేశారు. మోపిదేవి జగనన్న లేఔట్ 3 లో ఎస్టీ సామాజిక వర్గానికి చెందిన వ్యక్తులకు ప్రభుత్వ నిబంధనల ప్రకారం సెంటున్నర ఇవ్వాల్సి ఉండగా ఇవ్వకుండా అన్యాయం చేశారని, వారికి అవసరమైన మౌలిక వసతులు, రహదారి లేకుండా ఇతర సామాజిక వర్గాలు వారు డ్రైన్, రహదారిని ఆక్రమించుకున్నట్లు కలెక్టర్ కు ఫిర్యాదు చేశారు. ఇప్పటికీ తాసిల్దార్, ఎంపీడీవో, ఆర్డీవో, జాయింట్ కలెక్టర్, జిల్లా కలెక్టర్లకు అనేక పర్యాయాలు ఫిర్యాదులు చేయడం జరిగిందని వాటిపై సమగ్రంగా విచారణ నిర్వహించి ఎస్టీ సామాజిక వర్గాల వారికి న్యాయం చేయాల్సిందిగా కలెక్టర్ కు విజ్ఞప్తి చేశారు. అర్జీని పరిశీలించిన అనంతరం జిల్లా కలెక్టర్ మచిలీపట్నం ఆర్డీవోతో ఫోన్లో మాట్లాడి లే అవుట్ త్రి లో ఎస్టీ సామాజిక వర్గాల వారికి జరిగిన అన్యాయంపై పూర్తిస్థాయిలో విచారణ నిర్వహించి త్వరితగతిన నివేదిక అందజేయాల్సిందిగా సూచించారు.

గుడ్లవల్లేరు తహశీల్దార్‌గా సునీల్‌కుమార్

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు: సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా గుడ్లవల్లేరు మండల తహశీల్దార్‌గా ఎం.సునీల్‌కుమార్ బాధ్యతలు చేపట్టారు. సోమవారం బదిలీల్లో భాగంగా తాడేపల్లిగూడెం జిల్లాకు వెళ్లారు. ప్రస్తుతం డిప్యూటీ తాసిల్దారిగా పనిచేస్తున్న కనకదుర్గ ఇన్చార్జ్ తాసిల్దారుగా బాధ్యతలు చేపట్టారు. సునీల్ కుమార్ ఈ

కొద్ది రోజులు ఆయన చేసిన సేవలకు పలువురు అభినందనలు తెలిపారు. రెవిన్యూ అధికారులు, మండల పరిషత్ అధికారులు ఆయనను సన్మానించి వీడ్కోలు పలికారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ తాసిల్దార్ కనకదుర్గ, ఆర్ ఐ షెకీలా బేగం, రాజశేఖర్, కార్యదర్శులు ఏజేఎల్ నరసింహారావు, ఉమామహేశ్వరరావు పాల్గొన్నారు.

తెంపల్లి సర్పంచ్‌పై వైసిపి కన్వీనర్ దాడి

ప్రజాశక్తి-గన్నవరం: గన్నవరం మండలం తెంపల్లి గ్రామంలో పంచాయతీ సర్పంచ్ కొలుసు శిరీషపై అదే గ్రామ కార్యదర్శి హర్షవర్ధిని భర్త కొలుసు చిదంబర కుమార్ (వైసిపి గ్రామ కన్వీనర్) దాడి చేసిన సంఘటన సోమవారం సాయంత్రం జరిగింది. సర్పంచిని వైసీపీ కన్వీనర్ చెప్పుతో కొట్టడంతో గ్రామంలో టెన్షన్ వాతావరణం నెలకొంది. ఆత్కూరు పోలీసుల కథనం ప్రకారం... తెంపల్లి గ్రామ గ్రేడ్5 కార్యదర్శి హర్షవర్ధిని పంచాయితీలో ఇంటి పన్నులు వసూలు చేయకుండా నిర్లక్ష్యం చేస్తుందని, విధులకు కూడా సమయానికి రావడం లేదని సర్పంచ్ ఎంపీడీవోకు ఫిర్యాదు చేశారు. దానికి ముందు పంచాయితీలో నిధులు లేకపోవడంతో పనులు చేయడం లేదని గ్రామస్తులు ఉన్నతాధికారులకు ఫిర్యాదులు చేస్తున్నారనీ, ఈ క్రమంలో సర్పంచ్ శిరీష కార్యదర్శిని పిలిపించి గ్రామంలో పనులు చేయాలంటే త్వరగా ఇంటి పన్నులు వసూలు చేయాలని ఆదేశించారు. దీనికి ఆమె నుంచి సరైన స్పందన రాకపోవడంతో ఆమెపై ఉన్నతాధికారులకు రిపోర్టు చేస్తానని సర్పంచ్ హెచ్చరించారు. కార్యదర్శి ఈ విషయాన్ని తన భర్తకు చెప్పడంతో చిదంబరం ఆగ్రహించి సర్పంచ్ ఇంటికి వెళ్లి ఆమెపై దౌర్జన్యం చేశాడు. నోటికి వచ్చినట్లు తిడుతూ చెప్పుతో కొట్టాడు. మా ఆవిడ పైనే ఉన్నతాధికారులకు రిపోర్ట్ చేస్తావా? నీ అంతు చూస్తానంటూ బెదిరించాడు. ఈ సంఘటనపై సర్పంచ్ ఆత్కూరు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా ఎస్సై పైడి బాబు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

రాష్ట్ర స్థాయి రోప్ జంపింగ్‌లో గురుకుల విద్యార్థికి ప్రథమ స్థానం

ప్రజాశక్తి - రెడ్డిగూడెం : నంద్యాల, ప్రథమనందీశ్వరంలో జరిగిన రాష్ట్ర స్థాయి రోప్ జంపింగ్ పోటీల్లో రంగాపురం గురుకుల పాఠశాలలో చదువుతున్న 8వ తరగతి విద్యార్థిని ఎక్కిరాల లౌఖ్యశ్రీ ప్రథమస్థానం సాధించి గోల్డ్ మెడల్ పొందినట్లు ప్రిన్సిపాల్ ఎస్.తబిత తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల పీడీ సిహెచ్.సునీత, పిఇటి ఎన్.అరుణ, ఉపాధ్యాయులు, సిబ్బంది లౌఖ్యశ్రీని అభినందించారు.

బజాజ్ ఫిన్సెర్వ్ క్యాప్ ఫండ్ ప్రారంభం

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : లార్జ్ క్యాప్ ఫండ్‌ను ప్రారంభించినట్లు బజాజ్ ఫిన్సెర్వ్ అసెట్ మేనేజ్మెంట్ లిమిటెడ్ సంస్థ ఇన్‌ఛార్జి కార్తీక్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ విభాగంలో ఒక ప్రత్యేకమైన ఫండ్, అధిక యాక్టివ్ షేర్‌తో, ఎంపిక చేసిన 25-30 స్టాక్‌లపై దృష్టి కేంద్రీకరించేలా రూపొందించినట్లు తెలిపారు. ఈ ప్రత్యేకమైన విధానం ద్వారా, ఫండ్ దీర్ఘకాలికంగా మెరుగైన రిస్క్ సర్దుబాటు చేసిన రాబడిని అందించాలని లక్ష్యంగా పెట్టుకుందన్నారు. బజాజ్ ఫిన్సెర్వ్ అసెట్ మేనేజ్మెంట్ లిమిటెడ్ ఇటీవలి అధ్యయనం ప్రకారం, లార్జ్‌క్యాప్‌ల ప్రస్తుత వాల్యుయేషన్ వారిదీర్ఘకాలిక సగటు 23.1కి దగ్గరగా ఉందన్నారు. లార్జ్ క్యాప్‌లు ప్రస్తుతం వాటి సరసమైన వాల్యుయేషన్‌కు సమీపంలో ఉన్నాయని, వాటిని దీర్ఘకాలిక పెట్టుబడులకు ఆకర్షణీయమైన ప్రతిపాదనగా మారుస్తుందని తెలిపారు. మిడ్, స్మాల్ క్యాప్ కేటగిరీలలోని వారి తోటివారి కంటే లార్జ్ క్యాప్ స్టాక్‌లు తక్కువ తగ్గుముఖం పడతాయని, వాటి నష్టాలను వేగంగా తిరిగి పొందుతాయని అన్నారు. ఈ విషయాలు అధ్యయనం తెలియచేస్తుందన్నారు.

పొగాకు దుష్ప్రభావాలు వివరిస్తూ టీ కప్పులు పంపిణీ

ప్రజాశక్తి - హెల్త్ యూనివర్సిటీ : పొగాకు వినియోగం వల్ల కలిగే విషపూరిత ప్రభావాలను ప్రజల్లోకి తీసుకు వెళ్లడానికి, ఆరోగ్యకరమైన అలవాట్లను ప్రోత్సహిం చడానికి 'హేవ్ మోర్ టీ, నో మోర్ పఫ్స్' అనే పేరుతో ఒక ఆసక్తికరమైన ఇంటరాక్టివ్ హెల్త్ క్యాంపెయిన్‌ను విజయవాడలోని హెచ్‌సిజి కేన్సర్ సెంటర్ నిర్వహించింది. టీ స్టాల్స్‌లో టీ సిగరెట్‌లు తాగడానికి గుమిగూడే వినియోగదారులకు 'హేవ్ మోర్ టీ, నో మోర్ పఫ్స్' అనే ఆకర్షణీయమైన నినాదంతో టీకప్పు లను విజయవాడ హెచ్‌సిజి కేన్సర్ సెంటర్ ప్రతినిధులు సోమవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నగరంలోని

హెచ్‌సిజి సిటీ కేన్సర్ సెంటర్ కన్సల్టెంట్ ఆంకాలజిస్ట్ డాక్టర్ ఎ.సత్య శ్రీనివాస్, హెల్త్‌కేర్ గ్లోబల్ ఎంటర్‌ప్రైజెస్ లిమిటెడ్, రీజినల్ బిజినెస్ హెడ్ ఏపీ అండ్ ఈస్ట్ ప్రతీక్ జైన్ మాట్లాడుతూ ఆరోగ్యకరమైన జీవనశైలితో టిని అనుబంధించేటప్పుడు పొగాకు హానికరమైన ప్రభావాలను ప్రజలకు గుర్తు చేయాలనే ఆలోచనతో ఈ కార్యక్రమం నిర్వహించామన్నారు. ఈ ప్రచారానికి విశేషమైన రీతిలో సానుకూల స్పందన లభించిందన్నారు. ఆరోగ్యకరమైన జీవనశైలిని ప్రోత్సహించాలనే తమ నిబద్ధతలో భాగంగా విజయవాడ హెచ్‌సిజి క్యాన్సర్ సెంటర్, 'హేవ్ మోర్ టీ, నో మోర్ పఫ్స్' ప్రచారాన్ని ప్రారంభించిందన్నారు. స్థానిక టీ స్టాల్స్‌లో ఆకర్షణీయమైన నినాదంతో కూడిన టీ కప్‌లను పంపిణీ చేయడం ద్వారా, పొగాకు హానికరమైన ప్రభావాలను మన కమ్యూనిటీకి గుర్తుచేయాలని తాము లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. అదే సమయంలో సిగరెట్ లేకుండా టీని ఆస్వాదించమని వారిని ప్రోత్సహించామని అన్నారు.

ఉద్యోగాల కల్పనలో నైపుణ్యం అవసరం

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : ప్రభుత్వ రంగంతో పాటు, ప్రైవేటు రంగం కూడా ఉద్యోగాల కల్పనలో పాలు పంచుకోవడం మంచి పరిణామం అని నేషనల్ స్టాక్ ఎక్సేంజ్ సిఇఒ ఆశిష్ చౌహాన్ ఒక ప్రకటనలో తెలిపారు. ఇటీవల బడ్జెట్‌లో కూడా ఉద్యోగాల కల్పనలో ప్రభుత్వ, ప్రైవేటు భాగస్వామ్య గురుంచి ప్రస్తావించారని ఇది నిరుద్యోగులకు ఉపయోగ పడుతుందన్నారు. ఉద్యోగాల కల్పనలో నైపుణ్యాభివృద్ధి అవసరం అని అందుకు అనుగుణంగా ఆయా సంస్థలు కృషి చేయాలని పిలుపునిచ్చారు.

జాతీయ స్థాయి ఖోఖో పోటీల్లో అనురాగ్, బాలాజీలకు రజత పతకాలు

ప్రజాశక్తి - గుడివాడ, గన్నవరం : తమిళనాడు రాష్ట్రం చైన్నైలోని సుబ్రహ్మణ్యం నాదర్ విశ్వవిద్యాలయంలో హెచ్‌సిఎల్ స్పోర్ట్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఈనెల 24, 25 తేదీల్లో నిర్వహించిన 6వ ఎడిషన్ జాతీయ స్థాయి ఖోఖో పోటీల్లో ఆంధ్రప్రదేశ్ జట్టు తరపున ప్రాతినిధ్యం వహించి పతకాలు సాధించిన కృష్ణాజిల్లాకు విద్యార్థులను ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు అభినందించారు. ఇటీవల నాగార్జున విశ్వవిద్యాలయంలో జరిగిన సౌత్ జోన్ ఖోఖో పోటీల్లో పామర్రు మండలం జెమీగొల్వేపల్లిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థి మంతెన అనురాగ్, గన్నవరం బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థి గంటేటి నాగ బాలాజి ప్రతిభ కనబరచి జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. తాజాగా చైన్నై నాదర్ విశ్వవిద్యాలయంలో జరిగిన జాతీయ స్థాయి పోటీల్లో ఈ విద్యార్థులిద్దరూ రాష్ట్ర జట్టుకు ప్రాతినిధ్యం వహించి రజత పతకాలు సాధించారు. ఈ పోటీల్లో పామర్రు మండలం జెమీగొల్వేపల్లిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు మంతెన అనురాగ్ బాలుర విభాగంలో, కె.ఊర్థ్వ, కె.ధనలక్ష్మి, డి.ఏసుప్రియ, బి.వర్ష బాలికల విభాగంలో ఆంధ్రప్రదేశ్ జట్టుకు ప్రాతినిధ్యం వహించారు. బాలుర టీమ్‌లో పాల్గొన్న మంతెన అనురాగ్ రజత పతకం సాధించాడు. ఈసందర్భంగా సోమవారం ఆ పాఠశాలలో నిర్వహించిన అభినందన సభలో ప్రధానోపాధ్యాయురాలు టి.ఉషారాణి మాట్లాడుతూ రజత పతకం సాధించిన మంతెన అనురాగ్‌ను, బాలికల టీములో పాల్గొన్న క్రీడాకారుల ప్రతిభను కొనియాడారు. విద్యార్థులతోపాటు వారికి శిక్షణ ఇచ్చిన వ్యాయామ ఉపాధ్యాయుడు నాలి రవిబాబును అభినందించారు. అలాగే పాఠశాల ఉపాధ్యాయులు, గ్రామస్తులు, తోటి విద్యార్థులు కూడా క్రీడాకారులకు అభినందనలు తెలిపారు. అలాగే గన్నవరం బాలుర ఉన్నత పాఠశాలలో జరిగిన అభినందన సభలో ఇన్చార్జి ప్రధానోపాధ్యాయురాలు కష్ణ కుమారి మాట్లాడుతూ రజత పతకం సాధించిన విద్యార్థి గంటేటి నాగ బాలాజితోపాటు ఉమాదేవి, పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు ధనియాల నాగరాజు, షేక్ మీరా సాహెబ్‌లను అభినందించారు. ఈ కార్యక్రమంలో సాంఘిక సంక్షేమ వసతి గహ అధికారి ప్రకాష్, ఉపాధ్యాయులు మోషే పాల్గొన్నారు.

జెమీగొల్వేపల్లి పాఠశాల విద్యార్థి మంతెన అనురాగ్‌ను, బాలికా క్రీడాకారులను, వ్యాయాయ ఉపాధ్యాయులు నాలి రవిబాబును అభినందిస్తున్న హెచ్ఎం టి.ఉషారాణి

గన్నవరం పాఠశాల విద్యార్థి గంటేటి నాగ బాలాజిని, వ్యాయామ ఉపాధ్యాయులు ధనియాల నాగరాజు, షేక్ మీరా సాహెబ్‌లను అభినందిస్తున్న ఇన్చార్జి హెచ్ఎం కష్ణ కుమారి

పిల్లలను జంక్‌ఫుడ్, మొబైల్‌కు దూరంగా ఉంచాలి

'భాష్యం' పేరెంట్స్ డే వేడుకల్లో జడ్.ఇ.డి అరుణ

విజయవాడ : పిల్లలను జంక్‌ఫుడ్‌కు, మొబైల్ ఫోన్లకు దూరంగా ఉంచాలని జడ్.ఇ.డి అరుణ అన్నారు. సత్యనారాయణపురంలోని భాష్యం స్కూలులో సోమవారం నిర్వహించిన పేరెంట్స్ డే వేడుకల్లో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా అరుణ మాట్లాడుతూ పాఠ్యప్రణాళికలలో వచ్చిన మార్పులకు అనుగుణంగా విద్యాబోధన చేయడం అభినందనీయమన్నారు. సెల్‌ఫోన్లు చూడడం వల్ల కలిగే నష్టాలను, జంక్ ఫుడ్ తినడం వల్ల వచ్చే అనారోగ్యాలను గురించి అవగాహన కల్పించాలని కోరారు. పిల్లలకు మంచి పౌష్టిక ఆహారం అందించాలని తల్లదండ్రులకు సూచించారు. ఈ సందర్భంగా తల్లి దండ్రులకు ఆటల పోటీలు నిర్వహించారు. విద్యార్థుల కళా ప్రదర్శనలు విశేషంగా ఆకట్టుకున్నాయి. విజేతలకు జడ్.ఇ.ఒ. అరుణ, భాష్యం స్కూల్ హెచ్.ఎం.భార్గవి బహుమతులు అందజేశారు.

అంతరిక్ష రంగంలో భారత్ పాత్ర అపూర్వం

ప్రజాశక్తి - వన్‌టౌన్ : అంతరిక్ష పరిశోధనా రంగంలో భారతదేశం అపూర్వమైన పాత్రను పోషిస్తుందని షార్ మేనేజమెంట్ సిస్టమ్స్ గ్రూన్ డైరెక్టర్ డాక్టర్ పి.గోపీకృష్ణ అన్నారు. కాకరపర్తి భావనారాయణ కళాశాల ఫిజిక్స్ అండ్ ఎలక్ట్రానిక్స్ విభాగం ఆధ్వర్యంలో 'భారత అంతరిక్ష ప్రయాణం' అంశంపై సదస్సును సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యవక్తగా హాజరైన డాక్టర్ పి.గోపీకృష్ణ మాట్లాడుతూ ప్రపంచంలోనే అంతరిక్ష ప్రయోగాల్లో భారతదేశం తనకంటూ ప్రత్యేకమైన గుర్తింపును సాధించిందన్నారు. భారతదేశం అంతరిక్ష పరిశోధనా రంగంలో దూసుకువెళ్లటం ద్వారా శాస్త్రీయ పురోగతికి, దేశ ఆర్థిక, సామాజిక ప్రగతికి అండగా నిలిచిందన్నారు. 1969 ఇస్రో స్థాపనతో భారతీయ అంతరిక్ష యాత్రకు పునాది పడిందన్నారు. 1975లో మొదటి ఉపగ్రహైన ఆర్యభట్టను పంపించినట్లు తెలిపారు. టెలికమ్యూనికేషన్స్, బ్రాడ్‌కాస్టింగ్, పర్యావరణ, వైద్యారోగ్యం అనేక అంశాల్లో భారతీయ అంతరిక్ష పరిశోధనలు అండగా నిలుస్తున్నాయన్నారు. కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి.నారాయణరావు అధ్యక్షత వహించారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ కె.రామకృష్ణ, విభాగాధిపతి ఆర్ ఉదయ్‌కుమార్, అధ్యాపకులు ఏహెచ్‌డీ ప్రకాష్, పి.మౌనిక, బి.శృతి తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న షార్ మేనేజమెంట్ సిస్టమ్స్ గ్రూన్ డైరెక్టర్ డాక్టర్ పి.గోపీకృష్ణ

రాణీగారితోటలో డ్రైనేజీ సమస్యలను పరిష్కరించాలి

గ్రీవెన్స్‌లో నగర కమిషనర్‌కు కాశీనాథ్ వినతి

ప్రజాశక్తి - విజయవాడ : రాణీగారితోట ప్రాంతంలోని భూపేష్ గుప్తా నగర్, తారకరామానగర్ ఏరియాల్లో డ్రేనేజి సమస్యల పరిష్కరించాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు దోనేపూడి కాశీనాథ్ పేర్కొన్నారు. స్థానిక 16,17 డివిజన్లలో పేరుకుపోయిన ప్రజా సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ప్రజాసమస్యల పరిష్కార వేదికలో నగర కమిషనర్ ధ్యానచంద్రకు బాధిత ప్రజలు, పార్టీ జిల్లా కమిటీ సభ్యులు పి.కృష్ణను కలుపుకొని కాశీనాథ్ సోమవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కాశీనాథ్ మాట్లాడుతూ భూపేష్‌గుప్తా నగర్, తారకరామానగర్ ప్రజలను మురుగు చుట్టుముట్టి తీవ్రమైన అనారోగ్యాలకు గురి చేస్తుందని అన్నారు. భూపేష్ గుప్తానగర్‌లో ఖచ్చా డ్రియిన్ స్థానంలో కొత్త డ్రేనేజిని నిర్మించి, చెత్త, వ్యర్థాలు కాలువలో వేయకుండా మెస్ ఏర్పాటు చేయాలని కోరారు. తారకరామానగర్‌లో ఇళ్ళలోకి వస్తున్న డ్రియినేజీ వ్యవస్థను పునరుద్దరించాలని కోరారు. తక్షణమే మురుగు సమస్యను పరిష్కరించకపోతే ప్రజలను కలుపుకొని ఉద్యమిస్తామన్నారు. దీనిపై కమిషనర్ సానుకూలంగా స్పందిస్తూ... తక్షణమే ఈ సమస్యను పరిష్కరించే దిశగా చర్యలు చేపడతామని హామీనిచ్చినట్లు కాశీనాథ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ నగర కమిటీ సభ్యులు తమ్మిన చంద్రశేఖర్, స్థానిక నాయకులు వై.కృష్ణ, కోటిరెడ్డి, సానికులు కోటేశ్వరరావు పాల్గొన్నారు.

ఇంటర్న్ స్టంప్ నైపుణ్య శిక్షణ

ప్రజాశక్తి - విసన్నపేట : మండల పరిసర ప్రాంతాల్లో చదువుకుంటున్న విద్యార్థులకు ఇంటర్న్ స్టంప్ కంపెనీ ఆధ్వర్యంలో డిగ్రీ విద్యార్థులకు నైపుణ్య శిక్షణ పూర్తి అయ్యి, ధ్రువీకరణ పత్రాలను అందించే కార్యక్రమం విజయవంతం అయినట్లు బోర్డ్ ఆఫ్ డైరెక్టర్స్ డింపు శరత్ కుమార్, సాయి గుప్తా తెలిపారు. సోమవారం స్థానిక శ్రీ శ్రీ డిగ్రీ కళాశాల విద్యార్థులకు పైతాన్, ఎక్సెల్ కోర్సుల్లో శిక్షణ పూర్తయినట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులకు నైపుణ్యత ప్రాధాన్యతను వివరించారు. ఈ కార్యక్రమంలో సంస్థ స్కిల్ ఆఫీసర్ వినయ్, రిలేషన్‌షిప్ ఆఫీసర్ సుభాని, విద్యార్థులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

ఆర్‌డిఒకు విఒఎల వినతి

ప్రజాశక్తి - నందిగామ : అకారణంగా తొలగించిన వెలుగు మిత్రలను విధుల్లోకి తీసుకోవాలని డిమాండ్ చేస్తూ సిఐటియు ఆధ్వర్యంలో సోమవారం నందిగామ ఆర్ డి ఓ కార్యాలయం వద్ద విఒఎలు నిరసన తెలిపారు. నందిగామ ఆర్‌డిఒ రవీంద్రరావుకు వెలుగు మిత్రలు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి కటారపు గోపాల్ మాట్లాడుతూ నందిగామ నియోజకవర్గంలో కంచికచర్ల, వీరులపాడు, చందర్లపాడు మండలంలో సుమారు వంద మంది వెలుగు మిత్రలు పని చేస్తున్నారని, వీరిని అధికార పార్టీ నాయకులు రాజకీయ వేధింపులకు గురి చేస్తూ అకారణంగా విధుల నుండి తొలగించటం హేయమైన చర్య అన్నారు. వెలుగు మిత్రలు ప్రభుత్వ ఆదేశాలు ప్రకారం సంక్షేమ పథకాలను డ్వాక్రా సభ్యులకు చేరవేస్తున్నారన్నారు. విఒఎలను తక్షణమే విధుల్లోకి తీసుకోకుంటే సిఐటియు ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఆర్‌డిఒ రవీంద్రరావు సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో వెలుగుమిత్రలు శ్రీ లక్ష్మీ, చంద్రకళ, షేక్ దిల్ షా, టి. లక్ష్మీ, కుమారి, మల్లేశ్వరి, సుమలత, తదితరులు పాల్గొన్నారు.

ఆర్‌డిఒకు వినతిపత్రం అందజేస్తున్న విఒఎలు